## ఆటో ఎగుమతుల జోరు


ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆటోమొబైల్ ఎగుమతులు 22 శాతం వృద్ధి చెందినట్లు భారత ఆటోమొబైల్ తయారీదారుల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. ఈ కాలంలో మొత్తం ఎగుమతులు 14,57,461 యూనిట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇవి 11,92,566 యూనిట్లుగా ఉన్నాయి. ప్యాసింజర్ వాహన ఎగుమతులు రికార్డు స్థాయికి చేరటంతో పాటు ద్విచక్ర, వాణిజ్య వాహన విభాగాల్లో బలమైన పెరుగుదల ఈ వృద్ధికి కారణమని సియామ్ పేర్కొంది. జూన్ త్రైమాసికంలో ప్యాసింజర్ వాహన ఎగుమతులు 2,04,330 యూనిట్లుగా ఉన్నాయి. పశ్చిమాసియా సహా అమెరికా మార్కెట్లలో స్థిరమైన డిమాండ్ కారణంగా ఎగుమతులు గణనీయంగా పెరిగాయని తెలిపింది.

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 22 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 77

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# కలెక్టర్లు కదలాలి



- క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి
- వారి పనితీరుపై రోజువారీగా సీఎస్, సీఎంవో నివేదికలివ్వాలి
- అజాగ్రత్తగా ఉంటే ఎవరినైనా ఉపేక్షించేది లేదు
- రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు
- 25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- ప్రతి కలెక్టర్ ఖాతాలో రూ.కోటి అత్యవసర నిధులు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సూర్య న్యూస్ హైదరాబాద్

జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని... ఉదయం ఏడు గంటలకే ఇంటి నుంచి కదలి, పనిలో నిమగ్నం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు ఎక్కడికి వెళ్లారో, ఏం చేశారో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం కార్యాలయ అధికారులు రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఎరువులకు కొరత లేదని, ప్రతి దుకాణం ముందు నిల్వల బోర్డులు ఏర్పాటు చేయించాలని పేర్కొన్నారు. యూరియాను దారిమళ్లిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంటలకు నీటి కొరత రానీయవద్దని, సీజనల్ వ్యాధులను నివారించాలన్నారు. వాతావరణశాఖ అందించే సూచనల ప్రకారం హైదరాబాద్ మహానగరంలో వర్షాలు పడే ప్రాంతాలకు మూడు గంటల ముందే పోలీస్ కమిషనర్లు చేరుకుని, ట్రాఫిక్ - మిగతా 2లో



# ధన్‌ఖడ్ రాజీనామా

- పార్లమెంటు సమావేశాల వేళ
- అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి గుడ్‌బై
- అనారోగ్య కారణాలని వెల్లడి
- రెండేళ్ల పదవీకాలం ఉన్నా వైదొలగిన రాజ్యసభ ఛైర్మన్
- స్వతంత్ర భారత చరిత్రలో ఇది మూడోసారి



## మన ఆయుధాల వైపు ప్రపంచం చూపు

- మన దేశంలో తయారైన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కనిపిస్తోంది
- ఆపరేషన్‌లో వందశాతం లక్ష్యాలు సాధించాం
- కచ్చితత్వంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం
- ప్రధాని నరేంద్రమోదీ



## రాజకీయ యుద్ధాల్లో.. మిమ్మల్ని ఎందుకు వాడుతున్నారు?

- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దుర్వినియోగమవుతోంది
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భార్యకు సమన్ల అంశంలో హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు
- హైకోర్టు తీర్పును సవాల్‌చేసిన కేంద్రాన్ని తప్పుబట్టిన ధర్మాసనం



# టైగర్ రిజర్వ్‌పై వెనకడుగు

### జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేసిన ప్రభుత్వం

### ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో బంద్

సూర్య న్యూస్ హైదరాబాద్

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న టైగర్ కన్జర్వేషన్ జోన్ విషయంలో సర్కారు కాస్త వెనక్కి తగ్గింది. సుమారు 330 గ్రామాలను ప్రభావితం చేయనున్న ఈ పులుల సంరక్షణ కేంద్రంపై ఆదివాసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. టైగర్ రిజర్వ్ ఏర్పాటు కోసం తీసుకువచ్చిన జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. జీవో 49 విషయంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో - మిగతా 2లో



## పార్లమెంటు సమావేశాలు తొలిరోజే దుమారం

- విపక్షాల ఆరోపణలు, అధికారపార్టీ ప్రతివిమర్శలతో షురూ
- పహల్గాం, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు అంగీకరించిన కేంద్రం
- వచ్చేవారం చర్చించే ఛాన్స్

## 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో

# చేర్చడం అసాధ్యం



- సుప్రీంకోర్టు తీర్పుల గురించి తెలిసీ సీఎం డిమాండ్ చేయడం బీసీలను మోసగించడమే
- "రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న కాంగ్రెస్ డిమాండ్ హాస్యాస్పదం.
- భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

సూర్య న్యూస్ హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ముందస్తు న్యాయసమీక్ష లేకుండా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడం సాధ్యం కాదని భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు స్పష్టం చేశారు. 9వ షెడ్యూల్‌తో ముడిపెట్టకుండా రాష్ట్ర సర్కారే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భాజపా తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి దిల్లీకొచ్చిన ఆయన సోమవారం ఇక్కడి తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. "రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ - మిగతా 2లో



## విదేశీ విద్య @ రూ. 3,78,400 కోట్లు

- 2024లో భారతీయులు చేసిన ఖర్చు ఇదీ!
- 2030 నాటికి రూ.7,82,600 కోట్లకు చేరొచ్చు
- అదనపు భారంగా విదేశీ మారకం చార్జీలు
- గత సంవత్సరం రూ.1,700 కోట్ల వ్యయం

## సిందూర్‌తో పాటే

# బీసీ రిజర్వేషన్లు!

- లోక్‌సభలో చర్చకు కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరనున్న రాష్ట్ర ముఖ్య నాయకత్వం
- బీసీ కోటాపై ఖర్గే, రాహుల్‌తో మరోసారి చర్చించే యోచన
- 24న పార్టీ ఎంపీలకు సీఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- పీపీటీ అంశాలపై భట్టి, ఉత్తమ్‌లతో చర్చ



సూర్య న్యూస్ హైదరాబాద్

లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ అంశంతో పాటు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదంపై చర్చించేలా పట్టు పట్టాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని తెలంగాణ ముఖ్య నాయకత్వం కోరనుంది. ఈ మేరకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడినట్టు తెలిసింది. హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అనివార్యత, రిజర్వేషన్ల ఖరారుకు ఉన్న సమయం తదితర అంశాలపై హైకమాండ్‌తో మరోసారి మాట్లాడిన తర్వాత, బీసీ రిజర్వేషన్ల అంశంపై ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ (పీపీటీ) ఇవ్వాలనే నిర్ణయానికి రేవంత్ వచ్చారు. ఈ నెల 24న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి వెళ్లి దేశంలోని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరికీ పీపీటీ ద్వారా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వివరించనున్నారు. అంతకంటే ముందు రాహుల్, ఖర్గేలతో - మిగతా 2లో

# కలెక్టర్లు కదలాలి



-మొదటిపేజీ తరువాయి

సమస్యలను నివారించాలన్నారు. సోమవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి. జిల్లాల్లోని అన్ని విభాగాల అధికారులను సమాయత్తం చేయాలి. రాజధానిలో వర్షం వస్తే రహదారులపై నీరు నిలిచిపోయి గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ప్రమాదాలూ జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు అన్ని విభాగాలు మరింత సమర్థంగా పనిచేయాలి. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా జీహెచ్ఎంసీతోపాటు పోలీస్, ట్రాఫిక్ విభాగాలు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపకశాఖ, హైడ్రా ఆధ్వర్యంలోని 150 బృందాలు వెంటనే రంగంలోకి దిగాలి. వాననీటిని, చెత్తను తొలగించడంతోపాటు కరెంటు పునరుద్ధరణ, ట్రాఫిక్ నియంత్రణను సమన్వయంతో చేపట్టాలి. భారీ వర్షాలపై మూడు గంటల ముందే సమాచారం వస్తున్నందువల్ల హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు ముందుగానే ఆయా ప్రాంతాల సిబ్బందిని అప్రమత్తం చేయాలి. జిల్లాల్లోనూ వర్షాల సందర్భంగా కలెక్టర్లు, ఎస్పీలు విపత్తు నివారణ చర్యలు చేపట్టాలి. పిడుగులు పడినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. పిడుగుపాటుతో ప్రాణనష్టం సంభవిస్తే వెంటనే రెవెన్యూ, పోలీసుశాఖల ద్వారా పంచనామా, ఎఫ్ఐఆర్‌లు చేయించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి.

భారీ వర్షాలతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తి... దోమల బెడదతో డెంగీ, గన్యా, మలేరియా తదితర వ్యాధులు ప్రబలుతున్నాయి. దోమల నివారణకు ఫాగింగ్, క్లోరినేషన్ చేయాలి. పీహెచ్‌సీలు, ఏరియా, జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కచ్చితంగా విధులకు హాజరయ్యేలా చూడాలి. ఎవరైనా అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకోవాలి. పశువైద్యశాలల సిబ్బంది విధులకు గైర్హాజరు కాకుండా నిఘా ఉంచాలి. ఆసుపత్రులు, పశువైద్యశాలలను కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేయాలి. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ అధికారులు ముందుజాగ్రత్తలు తీసుకోవాలి. ఆదివాసీలకు వైద్యసేవలను పరిశీలించాలి. ప్రజలకు ఏ ఆపద వచ్చినా కలెక్టర్లు వెంటనే స్పందించాలి. ప్రతి కలెక్టర్ ఖాతాలో రూ.కోటి అత్యవసర నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేస్తుంది.

**నీటి యాజమాన్యంపై దృష్టి...**

భారీ వర్షాల దృష్ట్యా నీటి యాజమాన్యంపై నీటిపారుదలశాఖ దృష్టి సారించాలి. చెరువులు, కుంటలకు, కాల్వలకు గండ్లు పడకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలి. కృష్ణా బేసిన్ పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల కింద నీటి విడుదల మొదలైంది. త్వరలోనే నాగార్జునసాగర్ నీటిని విడుదల చేస్తాం. గోదావరి బేసిన్‌లో నీరు తక్కువగా ఉంది. ఆగస్టులో నీళ్లొస్తాయి. గతేడాది 2.85 కోట్ల టన్నుల మేరకు వరి పండించి దేశంలో మొదటి స్థానంలో నిలిచాం. ఈసారీ అదే స్థాయిలో పంటలు పండేలా నీరందించాలి.

**యూరియా పంపిణీని పర్యవేక్షించాలి**

రాష్ట్రంలో వచ్చే నెల పదో తేదీ వరకు అవసరమైన ఎరువుల నిల్వలున్నాయి. ఆగస్టు కోటా కూడా త్వరలోనే రాష్ట్రానికి సరఫరా అవుతుంది. కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారాన్ని చూసి... రైతులు ఎరువుల దుకాణాల వద్దకు పరుగులు తీస్తున్నారు. వారికి వాస్తవాలు తెలియజేయాలి. కలెక్టర్లు రోజువారీగా ఎరువుల పంపిణీని ఆన్‌లైన్‌లో పర్యవేక్షించాలి. ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దుల్లో తనిఖీలు చేయాలి. ఎరువుల పంపిణీపై ఏర్పాటు చేసిన ఫోన్ నంబర్‌ను దుకాణాలు, బస్‌స్టేషన్లలో ప్రదర్శించాలి.

**రేషన్ కార్డుల పంపిణీ**

గతంలో రేషన్‌కార్డులపై ప్రజలకు ఆసక్తి ఉండేది కాదు. సన్న బియ్యం పంపిణీతో డిమాండ్ పెరిగింది. రాష్ట్రంలో 96.95 లక్షల కుటుంబాలకు కార్డులున్నాయి. మరో 7 లక్షల మందికి కొత్త కార్డులు ఇవ్వబోతున్నాం. దీంతో దాదాపు 31 లక్షల మంది అదనంగా లబ్ధి పొందుతారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒకచోట రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మంత్రి పాల్గొనాలి. ప్రతి మండలంలో కలెక్టర్లతో పాటు అదనపు కలెక్టర్లు పాల్గొనాలి. ప్రతి మండలానికి నోడల్ అధికారిని నియమించాలి" అని సీఎం సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొంగులేటి, కోమటిరెడ్డి, పొన్నం, వివేక్, వాకిటి శ్రీహరి, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒక్కోరోజు ఒక్కోచోట అంచనాలకు మించి పడుతోంది. రెండు నెలలపాటు అన్ని విభాగాల అధికారులు జిల్లాల్లో అందుబాటులో ఉండాలి. వాతావరణశాఖ అందించే వర్ష సూచనలను వెంటనే అన్ని గ్రామాలకు చేరవేసి.. రైతులను, ప్రజలను అప్రమత్తం చేసే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలి. ప్రతి ఎరువుల దుకాణం వద్ద ఇద్దరు పోలీసులు, ఒక రెవెన్యూ ఉద్యోగిని నియమించి... పంపిణీ సజావుగా జరిగేలా చూడాలి. యూరియాను పంటల కోసమే కాకుండా 20-30 శాతాన్ని ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని కేంద్ర మంత్రి నడ్డా చెప్పారు. ఎవరైనా వ్యవసాయేతర, వ్యాపార అవసరాలకు యూరియాను దారిమళ్లిస్తే క్రిమినల్ కేసులు పెట్టాలి.

తుంగతుర్తిలో లాంఛనంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కార్డులను పంపిణీ చేయాలి. ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు కార్డుల పంపిణీ కార్యక్రమాలకు హాజరు కావాలి.

సీఎం రేవంత్‌రెడ్డి

**ఆహారోత్పత్తుల్లో ఆదర్శంగా నిలుస్తాం: భట్టి విక్రమార్క**

బోనకల్లు, ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ఈ సీజన్‌లో రాష్ట్రంపై ప్రకృతి కరుణించిందని, గత సీజన్ మాదిరిగానే పెద్దఎత్తున ఆహార ఉత్పత్తులు సాధించి దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఖమ్మం జిల్లా బోనకల్లు నుంచి పాల్గొన్నారు. రైతుభరోసా నిధులు జమయ్యాయని, బ్యాంకులు రుణాలిస్తున్నాయని తెలిపారు. సీజన్ ప్రారంభంలో వర్షాలు కాస్త నెమ్మదించినా... ప్రస్తుతం విస్తారంగా కురుస్తుండటంతో పంటలకు ఇబ్బంది లేదన్నారు. కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒత్తిడి తెచ్చి యూరియా తీసుకురావడంతో ఆ సమస్యా తగ్గుతోందన్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుత్ సరఫరా అవుతోందని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వచ్చే నెలలో యూరియాకు డిమాండ్ పెరుగుతుందని, కేంద్రం నుంచి వచ్చేలా చూడాలన్నారు.

# పార్లమెంటు సమావేశాలు తొలిరోజే దుమారం

న్యూఢిల్లీ



ధూర్తదేశం పాక్‌పై భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు తొలిరోజే తీవ్రస్థాయి వాదోపవాదాలతో మొదలయ్యాయి. పహల్గాం ఉదంతంలో కేంద్ర నిఘా వర్గాల ఘోర వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ ఆపరేషన్ సిందూర్‌పై వెనువెంటనే చర్చ మొదలెట్టాలన్న విపక్షాల డిమాండ్లు ఓవైపు.. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భం, కేసులను మోస్తున్న రాబర్ట్ వాద్రాపై అధికార పార్టీ ప్రతివిమర్శలతో తొలిరోజు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వేడెక్కాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా విస్తృతస్థాయిలో సవరించడం, మణిపూర్‌లో జాతుల మధ్య వైరంపై అధికార, విపక్ష పార్టీల పరస్పర ఆరోపణలతో లోక్‌సభ, రాజ్యసభల్లో వాతావరణం ఓవైపు మరింత ఉద్రిక్తంగా మారినా.. కాలిన కరెన్సీ కట్టల వ్యవహారంలో అపకీర్తిని మూటగట్టుకున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన అంశంలో అంతా ఏకతాటి మీదకు రావడం విశేషం. అవినీతిమరకలు అంటుకున్న జడ్జిని న్యాయపీఠం నుంచి పక్కకు తప్పించే క్రతువులో పార్టీలకతీతంగా సభ్యులు ఒకేమాటపై నిలబడ్డ సందర్భానికీ పార్లమెంట్ వేదికైంది.

**తొలిరోజే నాలుగుసార్లు వాయిదా**

సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయసభలు మొదలయ్యాయి. పహల్గాంలో అత్యంత పాశవికంగా ఉగ్రవాదులు చేసిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఇరు సభల్లో సభ్యులు నివాళులర్పించారు. అహ్మదాబాద్‌లో ఎయిర్‌ఇండియా విమానం కుప్పకూలిన ఘటనలో సజీవదహనమైన ప్రయాణికులకూ ఇరుసభల సభ్యులు నివాళిగా కొద్దిసేపు మౌనం పాటించారు. తర్వాత లోక్‌సభలో ప్రశ్నోత్తరాలను స్పీకర్ బిర్లా మొదలెట్టగానే విపక్ష సభ్యులు వెంటనే వెల్‌లోకి దూసుకొచ్చి ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఘోర నిఘా వైఫల్యం వల్లే పహల్గాం ఉదంతం చోటుచేసుకుందని, ఆపరేషన్ సిందూర్‌పై తక్షణం చర్చ జరపాలని డిమాండ్లుచేశారు. ఈ అంశంలో సభకు వచ్చి ప్రధాని మోదీ వివరణ ఇవ్వాలని సభ్యులు పట్టుబట్టారు. "ప్రశ్నోత్తరాల గంట ముగిశాకే మీకు మాట్లాడే అవకాశం ఇస్తా. క్వశ్చన్ అవర్ సజావుగా సాగనివ్వండి. మనల్ని ఎన్నుకున్న ప్రజల సమస్యలపై చర్చ జరగనివ్వండి. మీరు నినాదాలు ఇవ్వాలనుకుంటే బయటికెళ్లి ఇచ్చుకోండి" అని బిర్లా సూచించినా విపక్ష సభ్యులు వినిపించుకోలేదు. దీంతో సభను 12 గంటల దాకా వాయిదావేశారు. తర్వాత 12 గంటలకు సభ ఆరంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. మీరు ఎత్తిచూపిన అంశాలపై సుదీర్ఘ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అప్పటిదాకా ఓపిక పట్టాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. సభావ్యవహారాల సలహా కమిటీ(బీఏసీ) ఎదుట విపక్ష సభ్యులు తమ వాదనల్ని మధ్యాహ్నం 2.30గంటలకు వినిపించవచ్చని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సూచించారు. అయినా విపక్షసభ్యులు వినిపించుకోలేదు.

దీంతో అప్పుడు సభాధ్యక్షపీఠంపై కూర్చున్న జగదాంబికా పాల్ సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదావేశారు. తర్వాత సభ మొదలైనా ఎలాంటి మార్పులేదు. అప్పటి స్పీకర్ స్థానంలో కూర్చున్న సంధ్యా రాయ్ సభను మధ్యాహ్నం నాలుగు గంటలకు వాయిదావేశారు. నాలుగు గంటలకు సభ సమావేశమైంది. అప్పుడు కూడా విపక్షసభ్యులు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా తమ నిరసనలతో సభను హోరెత్తించారు. ఇక చేసేదిలేక సభాధ్యక్ష స్థానంలో కూర్చున్న దిలీప్ సైకియా లోక్‌సభను మంగళవారానికి వాయిదావేశారు. ఇలా తొలిరోజే లోక్‌సభ నాలుగుసార్లు వాయిదాపడింది. రాజ్యసభ లోనూ ఇదే వాయిదా పర్వం కొనసాగింది.

**వచ్చే వారం సిందూర్‌పై చర్చ**

పహల్గాంలో ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, తదనంతర పరిణామాలపై విస్తృతస్థాయి చర్చకు కేంద్రప్రభుత్వం తన సమ్మతి తెలిపింది. వచ్చే వారం ఈ అంశాలపై సమగ్రస్థాయిలో లోక్‌సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రధాని మోదీ విదేశీ పర్యటనకు వెళ్తున్న కారణంగా ఈవారం ఆయన పార్లమెంట్‌కు రాలేరని, వచ్చే వారం ఆయన సమక్షంలోనే పార్లమెంట్‌లో చర్చ జరుగుతుందని తెలుస్తోంది. పార్లమెంట్ వ్యవహారాల సలహా కమిటీ సమావేశంలో ప్రభుత్వ ప్రతినిధులు ఈ విషయాలను విపక్ష నేతలకు తెలియజేశారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు షిప్పింగ్ డాక్యుమెంట్ల సరళీకరణకు బాటలువేసే 'ది బిల్స్ ఆఫ్ ల్యాడింగ్ బిల్లు%-% 2025' కు రాజ్యసభ ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లు మార్చిలోనే లోక్‌సభ ఆమోదం పొందింది.

## 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం

-మొదటిపేజీ తరువాయి

షెడ్యూల్‌లో చేర్చాలన్న కాంగ్రెస్ డిమాండ్ హాస్యాస్పదం. 9వ షెడ్యూల్‌లో చేర్చే ఏ అంశమైనా న్యాయసమీక్షకు లోబడే ఉంటుందని 1973లో కేశవానంద భారతి కేసులో, 2007లో ఐఆర్ కోయెల్హో వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. తమిళనాడు రిజర్వేషన్ల అంశం ఇప్పటికీ కోర్టు ముందుంది. ఈ విషయం తెలిసీ 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేయడం ఓబీసీ సమాజాన్ని తప్పుదారి పట్టించడమే. ప్రభుత్వ ప్రకటన వెనుక ఎన్నికలు నిర్వహించకూడదన్న కుట్ర దాగుంది. మధ్యప్రదేశ్‌లో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని, జనాభాను బట్టి 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదే తరహాలో అమలు చేయాలి. బీసీ-ఈ కింద ముస్లింలకు విద్య, ఉద్యోగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను రాజకీయాలకు విస్తరింపజేస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తాం" అని రామచందర్‌రావు స్పష్టంచేశారు. బండి సంజయ్, ఈటల మధ్య నెలకొన్న విభేదాలను కుటుంబ అంతర్గత సమస్యగా కొట్టిపారేశారు. రేవంత్-కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కవిత-కేటీఆర్ ఇలా అన్ని పార్టీల్లోనూ సమస్యలున్నాయని చెప్పారు. ఎవరు క్రమశిక్షణ తప్పినా పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు

## సిందూర్‌తో పాటే బీసీ రిజర్వేషన్లు!



-మొదటిపేజీ తరువాయి

ఇరువురు నేతలు ఈ అంశంపై చర్చించనున్నారు. రాహుల్‌గాంధీ ఆలోచనలకు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకెళుతున్న తెలంగాణకు మద్దతివ్వాలని, ఉభయ సభల్లోనూ ఈ అంశాన్ని ప్రస్తావించడం ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని పార్టీ ఎంపీలను సీఎం కోరనున్నారు.

**పీపీటీ అంశాలపై భట్టి, ఉత్తమ్‌లతో చర్చ**

ఈ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో పేర్కొనాల్సిన అంశాలపై చర్చించేందుకు ఆదివారం సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో రేవంత్‌రెడ్డి విడివిడిగా భేటీ అయ్యారు. ఈ చర్చలు ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు సాగాయని తెలుస్తోంది. ముఖ్యంగా కులగణన, అసెంబ్లీలో బిల్లు, కులగణనపై నిపుణుల నివేదిక తదితర పరిణామాలకు సంబంధించి పీపీటీలో పేర్కొనాల్సిన కీలకాంశాలపై వీరు చర్చించారని, ఈ నెల 24న ఇవ్వాల్సిన పీపీటీ మంగళవారం పూర్తిస్థాయిలో సిద్ధమవుతుందని సమాచారం.

**ఇందిరా భవన్‌లో పీపీటీ: మల్లు రవి**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో 100 మంది కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్ మల్లు రవి వెల్లడించారు. ఈ నెల 24 సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఈ కార్యక్రమం ఉంటుదన్నారు. సోమవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎంపీలు రామసహాయం రఘురామి రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిచ్చోడిలా మాట్లాడుతున్నారని, సీఎం అనే కనీస మర్యాద లేకుండా రేవంత్ రెడ్డిపై స్థాయికి మించి విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అధిష్టానం పరిశీలిస్తోందని చెప్పారు.

## టైగర్ రిజర్వ్‌పై వెనకడుగు



-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్ నుంచి సేకరించిన తాజా నివేదిక మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వ్‌లోకి మారుస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49ని ఇచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. దీంతో 330 ప్రభావిత గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమగ్ర వివరాలను సేకరించారు. వాస్తవ పరిస్థితులను సీఎంకు వివరించారు. దీంతో జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, జీవో 49 నిలుపుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం సన్మానించారు. సహకరించిన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కు.. ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు కృతజ్ఞతలు తెలిపారు.

**బంద్ ప్రశాంతం..**

జీవో 49ని రద్దు చేయాలని ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఆసిఫాబాద్‌లో ఆదివాసీ, ఇతర సంఘాల నాయకులు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. కాగజ్‌నగర్‌లో ర్యాలీ తీశారు. మిగతా మండలాల్లో ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు నిరసనలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో ఆదివాసీ, గిరిజన సంఘాలు రాస్తారోకో చేపట్టాయి. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నెన్నెలలో జీవో ప్రతులను దహనం చేశారు. కాసిపేట మండలంలో బంద్ నడిచింది. ఆదిలాబాద్‌లో ప్రధాన వీధుల గుండా ఆదివాసీ నేతలు ర్యాలీలు నిర్వహించి దుకాణాలను మూసి వేయించారు. బస్టాండ్, బస్ డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. గుడిహత్నూర్, ఉట్నూర్ మండల కేంద్రాల్లో వాణిజ్య సంస్థలు మూతబడ్డాయి.

# ధన్‌ఖడ్ రాజీనామా

దిల్లీ

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ సోమవారం రాత్రి రాజీనామా చేశారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలి రోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన రాత్రికల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాలవల్లే తాను పదవి నుంచి వైదొలగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. ఆయన రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించనున్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. హరివంశ్‌కు అవకాశం ఇస్తారా అనే చర్చ జరుగుతోంది.



**'ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి'**

'వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు మద్దతుగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీ కాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రధాని సహకారం, మద్దతు అమూల్యం. విధి నిర్వహణలో నేను ఎంతో నేర్చుకున్నా. పార్లమెంటు సభ్యుల నుంచి లభించిన గౌరవ మర్యాదలు, అభిమానం చిరకాలం గుర్తుంటాయి. భారత్ సాధించిన అద్భుతమైన ఆర్థిక పురోగతికి సాక్షిగా ఉండటం ఎంతో సంతృప్తినిచ్చింది. దాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నా. పూర్తి గౌరవం, కృతజ్ఞతలతో రాజీనామా సమర్పిస్తున్నా' అని తన రాజీనామా లేఖలో ధన్‌ఖడ్ పేర్కొన్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది.

**పలు అంశాలపై నిర్మొహమాట స్పందన**

గుండె సంబంధ సమస్యతో మార్చిలో దిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స చేయించుకున్న ధన్‌ఖడ్.. ఆ తర్వాత కోలుకుని పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ సభలు, సమావేశాల్లో పాల్గొని పలు అంశాలపై విస్తృతంగా ప్రసంగాలు చేశారు. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్లకట్టలు బయటపడినట్లుగా వచ్చిన ఆరోపణలు, న్యాయ వ్యవస్థ వ్యవహార శైలిపై ఆయన నిర్మొహమాటంగా అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం 4.08 గంటలకు జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన తీర్మాన నోటీసు గురించి ఆయన సభలో వివరించారు. మరోవైపు గత డిసెంబరులో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి (జస్టిస్ శేఖర్ యాదవ్) అభిశంసన కోసం తన ముందుకు వచ్చిన లేఖ గురించీ ఆయన మాట్లాడారు. ఇలా ప్రభుత్వం ప్రతిపాదించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన తీర్మానంతోపాటు ప్రతిపక్షాలు ప్రతిపాదించిన జస్టిస్ శేఖర్ యాదవ్ అభిశంసన తీర్మానాన్ని సభ ముందుంచి.. దానికి 50 మంది సభ్యుల మద్దతుంటే ముందుకు తీసుకెళ్తానని ప్రకటించడం ఆయనకు ఇబ్బందిగా మారిందన్న వాదన వినిపిస్తోంది. ఆ రెండు తీర్మానాల గురించి ప్రకటించిన తర్వాత ఆయన సభ నుంచి వెళ్లిపోయారు. ఇవే ఆయన చివరి మాటలు. ఆ తర్వాత రాత్రికి రాజీనామా లేఖ బయటికొచ్చింది. ఈ మధ్యకాలంలో ఏం జరిగిందన్నది ప్రధానం.

**ప్రతిపక్షాలతో తొలి నుంచీ ఎడమొహమే**

జగదీప్ ధన్‌ఖడ్ సభా నిర్వహణ శైలిపై తొలి నుంచీ ప్రతిపక్షాలు వ్యతిరేకత వ్యక్తంచేస్తూ వచ్చాయి. దానివల్లే ఆయనపై గతంలో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించాయి. ఉప రాష్ట్రపతిపై ఈ అస్త్రాన్ని ప్రయోగించడం తొలిసారిగా ఆయనపైనే జరిగింది. అయితే ఆ తీర్మానాన్ని డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఉన్నప్పుడు అక్కడి మమతా బెనర్జీ సర్కారుపై వివిధ విషయాల్లో విరుచుకుపడి వార్తల్లోకెక్కారు. ఆ పేరుతోనే ఆయన అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవిని చేజిక్కించుకున్నారు. వృత్తి రీత్యా న్యాయవాది అయిన ఆయన ఇటీవల న్యాయవ్యవస్థ పని తీరుపై చేసిన వ్యాఖ్యలు మీడియాలో పతాక శీర్షికలకెక్కాయి. ఇంతలోనే అనూహ్యంగా పదవి నుంచి వైదొలిగారు.

**మూడో వ్యక్తి..**

స్వతంత్ర భారత చరిత్రలో ఉప రాష్ట్రపతి పదవిలో ఉండి పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసిన వారిలో ధన్‌ఖడ్ మూడోవారు. అంతకుముందు ఇద్దరు రాజీనామా చేశారు. వారిలో వి.వి.గిరి రాష్ట్రపతి పదవికి పోటీ చేయడం కోసం రాజీనామా చేశారు. రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భైరాన్‌సింగ్ శెకావత్ తన పదవీ కాలానికి నెల ముందుగా రాజీనామా చేశారు. అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. మరో ఉప రాష్ట్రపతి కృష్ణకాంత్ పదవిలో ఉండగా మరణించారు.

**ఊహించనిది: కాంగ్రెస్**

ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీని వెనుక ఉండి ఉంటాయని అభిప్రాయపడ్డారు. సాయంత్రం 5 గంటల వరకూ ఆయనతో ఉన్నానని, రాత్రి 7.30 గంటలకు ఆయనతో మాట్లాడానని, ఆ తర్వాత రాజీనామా నిర్ణయం అనూహ్యంగా వెలువడిందని పేర్కొన్నారు. రాజీనామాను ఆయన ఉపసంహరించుకోవాలని, ప్రధాని ఆయనను ఒప్పించాలని కోరారు.

**ఇదీ ప్రస్థానం**

1951 మే 18వ తేదీన రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లా కిఠానాలో రైతు కుటుంబంలో ధన్‌ఖడ్ జన్మించారు. చిత్తోడ్‌గఢ్‌లోని సైనిక పాఠశాలలో స్కాలర్‌షిప్‌తో చదువుకున్నారు.
స్కూల్లో ఆయన క్రికెట్‌పై మక్కువ చూపేవారు. ఆధ్యాత్మికత, ధ్యానంపైనా ఆసక్తి కలిగి ఉండేవారు.
తొలుత న్యాయవాదిగా రాజస్థాన్‌లో పని చేశారు. సల్మాన్ ఖాన్ కృష్ణ జింకల కేసును వాదించారు. ఆయనకు బెయిలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారు.
1990లో రాజస్థాన్ హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత సుప్రీం కోర్టులోనూ ప్రాక్టీస్ చేశారు.
ఆయన ఎక్కువగా ఉక్కు, బొగ్గు, మైనింగ్, ఇంటర్నేషనల్ కమర్షియల్ ఆర్బిట్రేషన్ కేసులను వాదించేవారు.
2019లో పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టేవరకూ ఆయన పలు హైకోర్టుల్లో కేసులను వాదించారు.
తొలుత జనతాదళ్ తరఫున రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1989లో ఝుంఝును నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. చంద్రశేఖర్ మంత్రివర్గంలో పార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రిగా పని చేశారు. పీవీ నరసింహారావు హయాంలో కాంగ్రెస్‌లో చేరారు. నీ రాజస్థాన్‌కు చెందిన ఈ జాట్ నాయకుడు.. జాట్‌లను ఓబీసీల్లో చేర్చేందుకు కృషి చేశారు.

# విదేశీ విద్య @ రూ. 3,78,400 కోట్లు

భారతీయ కుటుంబాలు తమ పిల్లల విదేశీ విద్య కోసం 2024లో రూ.3,78,400 కోట్లు ఖర్చు చేశాయి. 2030 నాటికి ఇది రెండింతలు దాటి రూ.7,82,600 కోట్లకు చేరుతుందని లండన్ కు చెందిన పేమెంట్స్ కంపెనీ వైజ్, కన్సల్టింగ్ సంస్థ 'రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్' నివేదిక వెల్లడించింది. భారతీయులు విదేశీ విద్య కోసం జరిపే చెల్లింపులపై బ్యాంకులు వసూలు చేసే మారకపు రేటు ఫీజు, రుసుములు గత ఏడాది రూ.1,700 కోట్లుగా నమోద య్యాయి. ఏటా రూ.30 లక్షలు పంపే ఒక సాధారణ కుటుంబం ఈ చార్జీల కింద రూ.60,000%–75,000 కోల్పోవాల్సి వస్తోంది.

రూ.75 వేల వరకు...

భారతీయులు విదేశీ విద్య కోసం జరిపే చెల్లింపులపై బ్యాంకులు వసూలు చేసే మారకపు రేటు ఫీజు, రుసుములు గత ఏడాది రూ.1,700 కోట్లు నమోదయ్యాయి. ఆరేళ్లలో ఇది రూ.4,300 కోట్లకు చేరవచ్చని అంచనా. ఈ చెల్లింపులలో 95% పైగా సంప్రదాయ బ్యాంకింగ్ మార్గాల ద్వారా విదేశాలకు చేరుతున్నాయి. విదేశీ కరెన్సీలో చెల్లింపులు జరిపినందుకుగాను బ్యాంకింగ్ సంస్థలు విదేశీ మారకపు రేటుపై 3%–%3.5% చార్జీ వసూలు చేస్తున్నాయి. లావాదేవీ పూర్తి కావడానికి 2%–%5 రోజుల సమయం పడుతోంది. ఏటా తమ పిల్లల చదువుల కోసం రూ.30 లక్షలు పంపే ఒక సాధారణ కుటుంబం ఈ చార్జీల కింద రూ.60,000%–%75,000 కోల్పోవాల్సి వస్తోంది. ఈ మొత్తంతో కొన్ని రోజులపాటు విద్యార్థులు రోజువారీ ఖర్చులు వెళ్లదీయవచ్చు. లేదా అదనపు కోర్సులు చేసేందుకు వెచ్చించవచ్చు.



**యూఎస్‌లో అనిశ్చితితో..**

రిజర్వు బ్యాంకు లెక్కల ప్రకారం.. లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద విదేశీ విద్య కోసం భారతీయులు విదేశాలకు పంపిన డబ్బు ఈ ఏప్రిల్‌లో రూ.1,410 కోట్లు. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 21% తక్కువ. 2025 మొదటి నాలుగు నెలల్లో విదేశీ విద్యకు ఎల్ఆర్ఎస్ కింద చేసిన ఖర్చు మొత్తంగా 21% తగ్గి రూ.7,516 కోట్లకు చేరుకుంది. గత ఆగస్టు నుంచి ఏప్రిల్ వరకు.. తొమ్మిది నెలలుగా ఈ పథకం కింద విదేశాలకు పంపిన డబ్బు తగ్గుతూ వస్తోంది. ఇందుకు ప్రధాన కారణం అమెరికాలో అనిశ్చితి. ఎల్ఆర్ఎస్ కింద ప్రతి ఆర్థిక సంవత్సరంలో ప్రయాణం, విద్య, వైద్య చికిత్స, విదేశీ స్టాక్స్‌లో పెట్టుబడులు వంటి లావాదేవీల కోసం రూ.2.15 కోట్ల వరకు విదేశాలకు పంపడానికి ఆర్‌బీఐ అనుమతి ఇస్తోంది.

**ప్రపంచ సగటు 6.62%**

ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం 2024 జూలై%–%సెప్టెంబర్‌లో విదేశాలకు పంపే మొత్తంపై ఈ చార్జీల ప్రపంచ సగటు 6.62% ఉంది. అంతర్జాతీయ చెల్లింపులు చేయడానికి అయ్యే ఖర్చు మధ్యవర్తులు లేదా కరస్పాండెంట్ బ్యాంకుల సంఖ్యను బట్టి పెరుగుతుంది. రుసుములు, కార్యాచరణ జాప్యాలు ప్రతి దశలోనూ ఉంటాయి. ఈ ఖర్చులు, జాప్యాల వల్లే కేంద్ర బ్యాంకులు విదేశాలకు నగదు బదిలీ చేయడానికి డిజిటల్ కరెన్సీలకు శ్రీకారం చుట్టాయి.
విదేశాల్లో ఉన్న పిల్లలకు గత ఏడాది విదేశీ విద్యకు అయిన వ్యయంలో నాలుగింట ఒక వంతు.. అంటే రూ.94,600 కోట్లను భారత్‌లోని కుటుంబ సభ్యులు బదిలీ చేశారు. మిగిలిన మొత్తాన్ని పార్ట్ టైమ్ ఉద్యోగాల ద్వారా సంపాదించిన మొత్తం, అలాగే ఉపకార వేతనాల ద్వారా విద్యార్థులు సమకూర్చుకున్నారు.
ప్రస్తుతం 18 లక్షల పైచిలుకు భారతీయ విద్యార్థులు వివిధ దేశాల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఏడాది క్రితం ఈ సంఖ్య 13 లక్షలు మాత్రమే.
విద్యార్థుల ప్రాధాన్యతలో యూఎస్, కెనడా, యూకే టాప్%–%3లో నిలిచాయి.
వివిధ దేశాల్లో చదువుతున్న మొత్తం విద్యార్థుల్లో భారతీయుల వాటా 30%–%35% ఉంది. దశాబ్దం క్రితం ఈ సంఖ్య 11% మాత్రమే.
విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆరేళ్లలో 25 లక్షలు దాటొచ్చు.

## మన ఆయుధాల వైపు ప్రపంచం చూపు

దిల్లీ

ఆపరేషన్ సిందూర్‌తో మన సైనికుల సత్తాను చూశామని, మన దేశంలో తయారైన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కనిపిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. సోమవారం పార్లమెంటు సమావేశాలకు ముందు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్‌లో వందశాతం లక్ష్యాలు సాధించామని, కచ్చితత్వంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని చెప్పారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయోత్సవంగా పార్లమెంటు సమావేశాలను నిర్వహించుకోవాలన్నారు. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర విజయవంతం కావడం స్ఫూర్తిదాయకమన్నారు.

**సజావుగా నడిచేలా సహకరించండి: స్పీకర్**

సభ సజావుగా జరగడానికి, నిర్మాణాత్మక చర్చలకు సహకరించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు. పార్లమెంటును ప్రజాస్వామ్య పవిత్ర దేవాలయంగా అభివర్ణించారు. సభ పనితీరు చట్టసభ సభ్యుల మధ్య సహకారం, నిర్మాణాత్మక చర్చలపై ఆధారపడి ఉంటుందని నొక్కి చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్'లో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు.

**రాజకీయ ఉద్రిక్తతలు సడలించుకోవాలి**

రాజ్యసభలో ఛైర్మన్ ధన్‌ఖడ్ మాట్లాడుతూ– ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే రాజకీయ వైరం, ఉద్రిక్తతలు నిరంతరం ఉండటం తగదని చెప్పారు. బహిరంగంగా ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని పార్టీలను కోరారు. ఘర్షణకు అతీతమైన చర్చలు జరపాలని, దేశ పురోగతికి నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని పిలుపునిచ్చారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ సుహృద్భావంతో మెలగాలని, తగని భాషను వాడవద్దని కోరారు. మనలో మనం కొట్లాడుకుంటే అది శత్రువును బలపరుస్తుందని చెప్పారు.

## రాజకీయ యుద్ధాల్లో.. మిమ్మల్ని ఎందుకు వాడుతున్నారు?

బెంగళూరు



మైసూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ భూకేటాయింపుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను దురుద్దేశపూర్వకంగా రంగంలోకి దించారు. రాజకీయ స్వప్రయోజనాల కోసం, ప్రత్యర్థి పార్టీలపై కక్ష సాధింపు కోసం ఈడీని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారు? ఈ విషయంలో మేం నోరువిప్పితే బాగోదు. రాజకీయ యుద్ధాల్లో ఈడీని ఎందుకు ఉపయోగిస్తున్నారు? ఇలాంటి విపరీత పోకడ వైరస్‌ను దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయకండి. ఈడీని ఉసిగొల్పే వికృత క్రీడను దేశ మంతటా అమలు చేయకండి. ఎన్నికల వేదికలపై మాత్రమే రాజకీయ యుద్ధాలు చేసుకోండి. ఇదే ధోరణి కొనసాగిస్తే మేం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కర్ణాటకలో మైసూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ(ముడా) భూకేటాయింపుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ని దురుద్దేశపూుర్వకంగా రంగంలోకి దించారని సర్వోన్నత న్యాయుస్థానం వ్యాఖ్యానించింది. రాజకీయ ప్రయోజునాల కోసం, ప్రత్యర్థి పార్టీలపై కక్ష సాధింపు కోసం ఈడీని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారని ఈడీ తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజుకు సుప్రీంకోర్టు సూటి ప్రశ్నవేసింది. ముడా భూకేటాయింపుల కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతికి వ్యతిరేకంగా ఈడీ గతంలో జారీచేసిన సమన్లు కొట్టేస్తూ కర్ణాటక హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ ఈడీ దాఖలుచేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టేసింది. ఈ సందర్భంగానే సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. "ఈ విషయంలో మేం నోరువిప్పితే బాగోదు. అచ్చం ఇలాగే మహారాష్ట్రలో జరిగిన ఉదంతం మొత్తం మాకు తెలుసు. రాజకీయ యుద్ధాల్లో ఈడీని ఎందుకు ఉపయోగిస్తున్నారు?. ఇలాంటి విపరీత పోకడ వైరస్‌ను దేశవ్యాప్తంగా వ్యాప్తిచేయకండి. ఈడీని ఉసిగొల్పే వికృత క్రీడను దేశమంతటా అమలుచేయకండి. ఎన్నికల వేదికులపై మాత్రమే రాజకీయ యుద్ధాలు చేసుకోండి. ఈ యుద్ధాల్లోకి ఈడీని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారు? మీరు ఇదే ధోరణి కొనసాగిస్తే మేం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కేసుల విషయంలో ఈడీ అధికాురులు అన్ని పరిధులు దాటి ప్రవర్తిస్తుున్నారు" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది.

**స్వాగతించిన కాంగ్రెస్.. విమర్శించిన బీజేపీ**

ఈడీ వైఖరిని ఎండగడుతూ సుప్రీంకోర్టు వెలుువరించిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈడీ%–%బీజేపీ సమష్టిగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సుప్రీంకోర్టు బట్టబయలుచేసిందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సూర్జేవాలా అన్నారు. కోర్టు తీర్పు కేంద్రప్రభుత్వానికి చెంపదెబ్బలా తగిలిందని సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. ఈడీని రాజకీయ లబ్ధి కోసం దుర్వినియోగం చేస్తున్న ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాలకు ఈ తీర్పు మేలుకొలుపు అని ఆయన అన్నారు. ముడా కేసులో తమ పోరాటం ఆగదని బీజేపీ స్పష్టంచేసింది. " భూమికి బదులు ప్లాట్ల కేటాయింపుల్లో అక్రమాలు జరగకపోతే వాటిని సీఎం కుటుంబం ఎందుకు మళ్లీ వెనక్కి ఇచ్చేసింది?. వాటిని వాళ్ల వద్దే ఉంచుకోవచ్చుగదా. ఈ అంశంలో మా పోరాటం కొనసాగుతుంది"అని కర్ణాటక అసెంబ్లీలో విపక్షనేత, బీజేపీ నాయకుడు ఆర్.అశోక్ సోమవారం బెంగళూరులో అన్నారు.

**ఏమిటీ ముడా కేసు?**

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ బోర్డ్‌గా 1904లో ఏర్పాటై తదనంతరకాుులంలో మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)గా అవతరించిన సంస్థ ఇప్పుడు భూకేటాయింపుల వివాదంలో కేంద్రబిందువుగా నిలిచింది. కెసెరె గ్రామంలో సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి 3 ఎకరాల 16 గుంటల భూమి ఉంది. ఈ గ్రామంలో దేవనార్ 3ఫేజ్ లేఅవుట్ కోసం ముడా ఈ భూమిని సేకరించింది. నష్టపరిహారంగా 2021లో మైసూర్‌లోని విజయునగర మూడో, నాలుగో ఫేజ్ లేఅవుట్లలో 38,284 చదరపు అడుగుల విస్తీర్ణంలో 14 ప్లాట్లను కేటాయించింది. అయితే పార్వతి నుంచి తీసుకున్న భూముల కంటే కేటాయించిన ప్లాట్ల విలువ రూ.45 కోట్లు ఎక్కువ అని ఆర్టీఐ కార్యకర్త అబ్రహాం లోకాయుక్త పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేటాయింపుల అంశం వార్తల్లోకెక్కింది. కెసెరె భూమిని పార్వతికి ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి 2010 అక్టోబర్‌లో బహుమతిగా ఇచ్చాడు. ప్రభుత్వం సేకరించాక 2014 జూన్‌లో నష్టపరిహారం కోసం పార్వతి దరఖాస్తు చేసుకున్నారు. ప్లాట్ల కేటాయింపుపై సిద్ధూ గతంలోనే స్పష్టతనిచ్చారు. "2014లో నేను సీఎంగా ఉన్నపుడు పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటే సీఎంగా ఉన్నంతకాలం ఆ పరిహారం ఇవ్వడం కష్టమని అధికారులు చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్నపుడు 2021లో మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఈ ప్లాట్లను కేటాయించారు" అని సిద్ధూ అన్నారు. అయితే గతంలో ముడా 50:50 పేరిట ఒక పథకాన్ని అమలుచేసింది. నిరుపయోగ భూమి తీసుకుంటే వేరే చోట 'అభివృద్ధి చేసిన' స్థలాన్ని కేటాయిస్తారు. ప్రతీ కేటాయింపు ముడా బోర్డు దృష్టికి తేవాలి. అయితే కొందరు ముడా అధికారులతో చేతులు కలిపి, బోర్డు దృష్టికి రాకుండా, పథకంలోని లోపాలను వాడుకుని సిద్ధరామయ్య కుటుంబం ఎక్కువ ప్లాట్లను రాయించుకుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. లోపాలున్న పథకాన్ని 2023 అక్టోబర్‌లో రద్దుచేశారు. అయితే తన భూమికి ఎక్కువ విలువ ఉంటుందని రూ.62 కోట్ల నష్టపరిహారం కావాలని సిద్ధరామయ్య ఈఏడాది జూలై నాలుగున డిమాండ్ చేయడం విశేషం. అయితే అసలు ఈ భూమి పార్వతి సోదరుడు మల్లికార్జున స్వామిది కాదని, అక్రమంగా ఫోర్జరీ పత్రాలు సృష్టించి 2004లో తన పేరిట రాయించుకున్నాడని ఆరోపణలున్నాయి.

## జాతీయ జెండా రెపరెపలు

# జాతి గుండె లబ్ డబ్‌లే !



Pingali Venkayya
(2nd August 1876 - 4th July 1963)

భారత జాతీయ జెండా రెపరెపలే 146 కోట్ల భారతీయుల గుండె లబ్ డబ్‌లు. దేశ ఔన్నత్యం, ఐక్యత, దేశ భక్తి, త్యాగం, జాతి గౌరవం, ఆకాంక్షలు, న్యాయం, సార్వభౌమాధికారం, శాంతి, సౌభాగ్యం, స్వేచ్ఛా స్వాతంత్ర్య పోరాటాలకు ఏకైక చిరునామాగా త్రివర్ణ పతాకం నిలుస్తున్నది. జాతీయ పతాకానికి వందనం చేస్తూ మనందరం మన దేశభక్తిని ప్రకటిస్తున్నాం, దేశాభివృద్ధికి బాటలు వేస్తున్నాం. మచిలీపట్నానికి చెందిన తెలుగు బిడ్డ పింగళి వెంకయ్య రూపొందించిన ప్రస్తుత త్రివర్ణ జాతీయ పతాకాన్ని 22 జూలై 1947న మన భారత రాజ్యాంగ సభ ఆమోదించడం, 15 ఆగష్టు 1947న భారత ప్రభుత్వం అధికారికంగా ఎగుర వేస్తూ అంగీకరించడం మన స్వతంత్ర భారత ఘన చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచి పోయింది. 22 జూలై 1947 రోజు మన జాతీయ పతాకాన్ని ఆమోదించడంతో ప్రతి ఏట జూలై 22న దేశవ్యాప్తంగా భారతీయులు "జాతీయ పతాక ఆమోద దినోత్సవం లేదా జాతీయ పతాక దినోత్సవం ( నేషనల్ ఫ్లాగ్ డే ఆర్ నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే)" రూపంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. చేనేత వస్త్రంతో మాత్రమే రూపొందించబడుతున్న మన జాతీయ జెండా 2:3 నిష్పత్తితో దీర్ఘ చతురస్రాకారంలో మూడు రంగులతో, మధ్యలో నావీ-బ్లూ రంగు అశోక చక్రం అమర్చబడి అందంగా ఉంటుంది. జాతీయ పతాకంలోని పై భాగంలో "కాషాయ రంగు", మధ్యలో "తెలుపు వర్ణం", క్రింది భాగాన "ఆకు పచ్చ రంగు" సమాన భాగాలుగా అమర్చబడి ఉంటాయి. మధ్యలో ఉన్న తెలుపు వర్ణం కేంద్రంగా నావీ-బ్లూ రంగు కలిగిన "అశోక ధర్మ చక్రం" అమర్చబడి ఉంటుంది. పై భాగాన ఉన్న కాషాయ రంగు దేశ శక్తి సామర్థ్యాలకు, త్యాగ స్ఫూర్తి, ధైర్యాలకు ప్రతీకగా నిలుస్తున్నది. మధ్యలో ఉన్న శ్వేత వర్ణం శాంతి, స్వచ్ఛత, సత్యాలను సూచిస్తున్నది. క్రింది భాగాన ఉన్న హరిత వర్ణం సమృద్ధి, హరిత సంపద, శుభ ప్రదం, సమగ్రాభివృద్ధిలను ప్రకటిస్తున్నది. మధ్య తెలుపు వర్ణం కేంద్రంగా సత్య ధర్మాలకు ప్రతీకగా అశోక ధర్మ చక్రం అమర్చబడి ఉన్నది. అశోక చక్రం ప్రగతి రథాలకు చిరునామాగా, చక్రంలోని 24 చువ్వలు స్వేచ్ఛ భారత స్ఫూర్తి, 24 గంటలు నిరంతర ప్రగతి పరుగులను ప్రకటిస్తున్నది. చక్రంలోని సారనాథ్ సింహం ధైర్య, గంభీర, న్యాయ, సుస్థిరతను సూచిస్తున్నది. 07 ఆగష్టు 1906న తొలిసారి ఆకు పచ్చ, పసుపు, ఎరుపు వర్ణాలతో కూడిన జాతీయ పతాకాన్ని అనధికారంగా కలకత్తాలో ఎగురవేశారు. 1907లో కాషాయం, పసుపు, ఆకు పచ్చ వర్ణాలతో కూడిన జెండాను బెర్లిన్ కమిటీ రూపొందించడం జరిగింది. అనంతరం అన్నీ బిసెంట్, బాల గంగాధర తిలక్‌లతో కూడిన దేశ భక్తులు ఐదు ఎరుపు చారలు, నాలుగు ఆకు పచ్చ చారలు, ఏడు నక్షత్రాలు, ఎడమ పై భాగాన యూనియన్ జాక్ సంతకంతో కూడిన పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. 1921లో జరిగిన బెజవాడ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో తెలుగు తేజం పింగళి వెంకన్న రూపొందిందని 30 రకాల పతాక నమూనాల్లోంచి ఐదింటిని అనధికారికంగా ఎంపిక చేశారు. 1931లో వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం, మధ్యలో "చరకా" చేర్చబడింది. దేశ స్వాతంత్ర్యానికి కొద్ది రోజుల ముందు నేటి మన జాతీయ పతాకానికి తుది రూపం ఇస్తూ త్రివర్ణ పతాకం మధ్య భాగంలో "చరకా"కు బదులుగా "అశోక ధర్మ చక్రం" చేర్చబడింది. ఈ జాతీయ జెండాను 22 జూలై 1947న భారత రాజ్యాంగ సభ అధికారికంగా ఆమోదించడం ఒక అపూర్వ ఘట్టంగా దేశ స్వాతంత్ర్య చరిత్రలో నిలిచి పోయింది. ప్రతి భారత పౌరుడు తన ఇంటి ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసుకోవచ్చని 2002లో కోడ్ సవరణ చేయడం, 2005లో మరి కొన్ని అదనపు వాడుకలను అనుమతించడం జరిగింది. మన జాతీయ జెండాను ఉదయం ఎగుర వేసి సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు వరకు ఉంచుకోవచ్చని, మతపరమైన సందర్భాల్లో వాడకూడదని, నేలకు గాని నీటికి గాని తగలకుండా చూసుకోవాలని, జాతీయ జెండా కన్న ఎత్తులో మరో జెండా ఉండకూడదనే నియమనిబంధనలు కూడా చేర్చబడినవి. జెండా ఎగుర వేసిన వెంటనే జాతీయ గీతాన్ని ఆలపించడం మనకు ఒక అలవాటుగా మారిపోయింది. భరతమాత గుండె సవ్వడిగా నిలుస్తున్న మన జెండాకు మనందరం వందనం చేస్తూ, దాని ప్రాభవ వైభవాలకు అనునిత్యం కృషి చేస్తూ, దాని ప్రతిష్టను ఇనుమడింపజేస్తూ, మన జాతీయ పతాకానికి భక్తి శ్రద్ధలతో మనసారా నమస్కరిద్దాం. మన త్రివర్ణ పతాకాన్ని మదిలో నిలుపుకొని దేశాభివృద్ధి, ఐక్యత, శాంతి సామరస్యాల స్థాపనకు కృషి చేద్దాం.

# తెలంగాణ వైతాళికుడు దాశరథి



తెలంగాణలో జన్మించిన గొప్ప వైతాళికులలో, మహాకవి దాశరథి అగ్ర శ్రేణికి చెందిన వారు. హైదరాబాద్ సంస్థాన విముక్తి మహోద్యమంలో దూకి, నిజాం నవాబు అలీఖాన్ ను ఎదిరించి, తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి, లక్ష్యాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ కవి సింహం దాశరథి. దాశరథిగా సుపరిచితులు అయిన - దాశరథి కృష్ణమా చారి 1925 జూలై 22 నాడు, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా, చినగూడూరు గ్రామంలో శ్రీమతి వేంకటమ్మ, శ్రీమాన్ వేంకటాచార్యులకు జన్మించారు. దాశరథి రంగాచారి దాశరథి ఆయన తమ్ముడు. చినగూడూరులో నాల్గవ తరగతినీ, ఖమ్మం ఉస్మానియా హైస్కూల్ లో మెట్రిక్యులేషన్ నూ పూర్తి చేశారు. ఖమ్మంలో చదువు కుంటున్నప్పుడే మీర్జాగాలిబ్ శృంగారాత్మక సాహిత్యాన్ని, ఇక్బాల్ విప్లవ గీతాలను అధ్యయనం చేశారు. మరోవైపు ఉపనిషత్తుల సారాన్ని ఎదనిండా నింపు కున్నారు దాశరథి. "నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనొ అందాక ఈ భూగోళమ్మున అగ్గి పెట్టెదను" %-% అంటూ విప్లవ చైతన్య మూర్తియై ప్రజ్వరిల్లినారు. ప్రజల బాధలకు,కారణ భూతులైన భూస్వాముల ఆటకట్టించాలనీ, రైతుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులతో కలిసిపోయారు. కార్యకర్తగా, కావ్యకర్తగా ఉద్యమించారు. కోయగూడేలలో తిరిగి వాళ్లను సమైక్య పరచారు. లంబాడీలను, హరిజనులను, రైతులను, కూలీలను, వర్తకులను మేల్కొలిపి, వాళ్లను స్వాతంత్ర్యోద్యమం లో భాగస్వాములుగా చేశారు. పుంఖానుపుంఖంగా కవితలు రచించి, పీడిత ప్రజల, భావాలకు ప్రతినిధిగా తన కలాన్ని ఝుళిపించారు. తెలుగు భాషా సంస్కృతుల పునరుద్ధరణ కోసం ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలలో పాల్గొని, కావ్యగానం చేసేవారు దాశరథి. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రథమ వార్షికోత్సవ సభ 1944 లో ఓరుగల్లు కోటలో ఏర్పాటైంది. రజాకార్లు సభపై %-% వేసిన పచ్చని పందిళ్లను తగులబెట్టారు. అప్పుడు దాశరథి నిర్భయంగా- " జ్వాలలో ఆహుతి అయిపోతాం గాని, కవి సమ్మేళనం జరిపి తీరుతాం " అంటూ గళం విప్పి "ఓ పరాధీన మానవా! ఓపరాని దాస్యము విదల్చ లేని శాంతమ్ము మాని, తలుపులను ముష్టి బంధాన కలచివైచి, చొచ్చుకొని పొమ్ము స్వాతంత్ర్య సురపురమ్ము" %-% అంటూ ప్రబోధించారు. సభాధ్యక్షులైన సురవరం ప్రతాపరెడ్డి వెంటనే లేచి 'సింహగర్జన చేశావు నాయనా' అంటూ దాశరథిని మెచ్చుకొన్నారు. దేవులపల్లి రామానుజరావు దాశరథి మెడలో పుష్పహారం వేసి కౌగలించు కొన్నారు. తరువాత 'మంచిర్యాల'లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభా కవి సమ్మేళనానికి, దాశరథి అధ్యక్షత వహించి ప్రజలను ప్రబోధించారు. 1945-46 ప్రాంతంలో దాశరథికి కమ్యూనిస్ట్ లతో అభిప్రాయ భేదాలేర్పడ్డాయి. అప్పుడు దాశరథి హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడానికీ, మహోద్యమాన్ని సాగిస్తున్న ' స్టేట్ కాంగ్రెసు' లో చేరినారు. స్వామీ రామానందతీర్థ నాయకత్వంలో, జమాలాపురం కేశవరావు, కొండా వెంకటరంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు మొదలగు వారితో కలసి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. "ఇదేమాట ఇదేమాట పదేపదే అనేస్తాను" అంటూ, "నిజాం రాజు జన్మజన్మల బూజు" అంటూ, ఉద్యమ కవితావేశ మూర్తియై, దాశరథి సత్యాగ్రహానికి తలపడ్డారు. అప్పటి దాకా పొంచి ఉన్న పోలీసులు 'గార్ల ' గ్రామంలో, దాశరథిని అరెస్టు చేసి, నిజాం ప్రభుత్వం దాశరథికి 16 నెలల కఠిన కారాగార శిక్షను విధించింది. కొన్ని నెలలు వరంగల్ జైల్లో ఉంచి, తరువాత దాశరథిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు పంపింది. నిజామాబాద్ జైల్లో దాశరథి ముఖం కడుక్కునే బొగ్గుతో జైలు గోడ మీద - "ఓ నిజాము పిశాచమా! కానరాడు నిన్ను బోలిన రాజుకు మాకెన్నడేని తీగెలను తెంపి, అగ్నిలో దింపినావు నాతెలంగాణ కోటి రత్నాల వీణ " అని రాస్తే జైలు అధికారులు తుడిచి వేయించారు. అపుడు అదే జైల్లో ఉన్న వట్టికోట ఆళ్వారు స్వామి, మళ్లీ మళ్లీ గోడ మీద రాసేవారు. జైల్లో దాశరథి స్వామి రామానంద తీర్థను దర్శించు కొన్నారు. స్వామీజీ దాశరథి సాహసాన్ని ప్రశంసించినారు. "నా తెలంగాణ తల్లి కంజాతవల్లి" - "నా తెలంగాణ కోటి అందాల జాణ" - "నా తెలంగాణ సీమ సౌందర్య సీమ"- "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అంటూ తెలంగాణ తల్లిని వేనోళ్లా ప్రశంసించిన తెలంగాణ ముద్దు బిడ్డ దాశరథి. "తెలంగాణలోని కోటి ధీరుల గళధ్వనినె గాక ఇలా గోళ మందుండెడి ఎల్లరి శబ్దాన్ని నేను నా పేరు ప్రజాకోటి నా ఊరు ప్రజావాటి" అని చాట గలగిన ప్రపంచ ప్రజాకవి దాశరథి. "అగ్నిధార" మొదలు ' నేత్రపర్వం ' దాకా ముప్పైకి పైగా, గ్రంథాలు రచించారు దాశరథి. 200 కు పైగా చలన చిత్రగీతాలు రాశారు. దాశరథిని గూర్చి అనేక విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఆయన రచనలు అనేక భాషలలోనికి అనువాదిత మైనాయి. తెలుగులో గజల్ రుబాయీ ప్రక్రియలను, ప్రప్రథమంగా ప్రవేశ.పెట్టిన ప్రయోక్త దాశరథి మహాకవే. 'జాతీయోద్యమ రథసారథిగా' భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామ్రపత్ర సన్మానాన్నీ, అప్పటి ఉప రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ చేతుల మీదుగా సన్మానాన్ని అందు కొన్నారు దాశరథి. 'కళాప్రపూర్ణ', 'డి.లిట్' వంటి గౌరవ పట్టాలతో వివిధ విశ్వ విద్యాలయాలు దాశరథిని సన్మానించాయి. అమెరికా తెలుగు వాళ్లు ' ఆంధ్ర కవితా సారథి' గా సన్మానించారు. ఒంగోలు ' గండపెండేరం ' తొడిగి సన్మానించింది. వరంగల్లు దాశరథికి స్వర్ణోత్సవం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977 లో ఆస్థానకవిగా నియమించి సన్మానించింది. అనేక దేశాలలో పర్యటించి , దాశరథి తెలుగు భాషా సాహిత్య సంస్కృతులను గూర్చి ప్రసంగించారు. దాశరథి అనారోగ్యానికి గురై 1987 నవంబరు 5 వ తేదీ ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# యథేచ్ఛగా ఉల్లంఘనలు

ప్రపంచ తత్వవేత్త కారల్ మార్క్స్ 1867 క్యాపిటల్ గ్రంథంలో ఒక అంశాన్ని నొక్కి చెప్పారు. 'పెట్టుబడిదారుల, కార్మికుల మధ్య వర్గ పోరాటమంటే పని గంటల పోరాటమే' అన్నారు. ఎప్పుడో పద్దెనిమిదవ శతాబ్దకాలంలో చెప్పిన ఆయన మాటలు రెండు వందల సంవత్సరాలు దాటినా మననం చేసుకుంటున్నామంటే నేటికీ కార్మికవర్గాన్ని పెట్టుబడిదారి సమాజం ఎంతగా దోచుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో మిత్రపక్షాల సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్లకు మరింత ఊడిగం చేసేందుకు పావులు కదుపుతున్నది. కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్స్ తెచ్చి అమలు చేయజూస్తోంది. ఓవైపు దాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం పుండుమీద కారం చల్లింది. జూలై 5న పని గంటలు 8 నుండి 10కి పెంచుతూ జీఓ నెం.282ను విడుదల చేసింది. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో పని దినానికి అనుమతించింది. బీజేపీ విధానాలకు తాము వ్యతిరేకమని నిత్యం మాట్లాడే కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో యాజమాన్యల లాభాల కోసం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరిట ఈ జీఓ తెచ్చింది. కార్మికుల శ్రమను దోచిపెట్టడంలో బీజేపీ, తమకు విధానపరంగా తేడా లేదని కాంగ్రెస్ నిరూపించింది. కేంద్రంలో 'బడా భారు' లేబర్ కోడ్‌లు తెస్తే రాష్ట్రంలో 'చోటా భారు' షాప్స్ యాక్ట్‌కు సవరణలు చేశారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో రోజుకు పది గంటల పని దినం పెంచుతూ షాప్స్‌కు మినహాయింపు ఉంటుందని జీఓలో పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 16, 17లకు సవరణలు చేస్తూ వ్యాపార సంస్థల్లో, కార్యాలయాల్లోని ఉద్యోగులంతా ఇక నుండి రోజుకు పది గంటలు పనిచేయాలి, వారానికి 48 గంటలు మించరాదని నిబంధన పెట్టారు. అలాంటప్పుడు ఆరు రోజులు రోజు పది గంటలకు ఎందుకు పెంచారు? సమాధానం లేదు. వారానికి అరవై గంటలు పని చేయిస్తారు. మూడు నెలల్లో 144 గంటలకు మించరాదని పేర్కొన్నారు. రోజులో ఆరు గంటలు పని చేస్తే అరగంట మాత్రమే విశ్రాంతి ఉంటుందట. కార్మికులు యంత్రాల మాదిరి పనిచేయాలి. ఓవర్ టైమ్ వేతనాలతో రోజుకు పన్నెండు గంటలు పెంచుకోడానికి వారానికి 72 గంటలకు అవకాశం కల్పించారు. కేంద్రం లేబర్ కోడ్‌లో కూడా ఇదే చెప్పింది. ఇన్ఫోసిస్, ఐటి అధిపతులు ఇదే కోరారు. పక్క రాష్ట్రంలోని ప్రపంచ బ్యాంకు ప్రియమైన ముఖ్యమంత్రి అన్ని కంపెనీల్లో, ఫ్యాక్టరీల్లో పది గంటలు పనిదినానికై నిర్ణయం తీసుకున్నారు. గతంలో యుపి, మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినం ప్రవేశపెట్టారు. ఇటీవల కర్నాటక, తమిళనాడులో ఇదే ప్రయత్నం చేశారు. ఇదే కోవలో రాష్ట్రంలో పనిదినం పెంచింది. తర్వాత అన్ని కంపెనీలకు వర్తించే విధంగా తీసుకువస్తారు. రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 7,79,223 ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఈ జీఓ పరిధిలో ఉన్నాయి. ఇందులో సుమారు 24,66,360 మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ జీఓ నెం.116 (2007) ప్రకారం వేతనాలు నిర్ణయించారు. నేటికి కనీస వేతనం రూ.12,420లు మాత్రమే. 18 ఏండ్లు గడిచినా కనీస వేతనాలు సవరించలేదు. ప్రతి ఐదేండ్లకోసారి సవరించాలి. అందుకు ప్రభుత్వాలు సిద్ధపడలేదు. కానీ 365 రోజులు 24 గంటలు తెరిచి వ్యాపారం చేసుకోడానికి పది గంటల పాటు పని చేయించుకోడానికి ఆగమేఘాల మీద జీఓ ఇచ్చారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఇంత కన్నా నిదర్శనం ఏముంటుంది? అధిక పనిగంటల వల్ల కార్మికులు, ఉద్యోగులు ఎంత నష్టపోతారు? వ్యాపారులు ఎంత లాభ పడతారో పరిశీలిద్దాం! ఉదా: కార్మిక శాఖ షాప్ ఎంప్లాయీస్‌కు ఇచ్చిన జీఓ 116 ప్రకారం సగటున రూ.13వేలు కనీస వేతనం ఉంది. రోజుకు పదిగంటల చొప్పున నెలకు 26 రోజులకు గాను 260 గంటలు పని చేస్తారు. 8 గంటల చొప్పున 208 గంటలే పని చేయాలి. 52 గంటలు ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం లెక్కిస్తే చట్టం ప్రకారం మరో రూ.6,500లు ఇవ్వాలి. మొత్తం 25 లక్షల మందికి ఓవర్‌టైమ్ వేతనాలను లెక్కిస్తే నెలకు రూ.1,625 కోట్లు, ఏడాదికి రూ.19,500 కోట్లు రెండు గంటలు పని పెంచడం వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతారు, యజమానులు లాభపడతారు. పెరిగిన ధరల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకపోవడం వల్ల ఒక్క ఉద్యోగి నెలకు రూ.13వేలు ఇప్పటికే నష్టపోతున్నాడు. అవి లెక్కిస్తే 25 లక్షల మందికి ఏడాదికి మరో రూ.32,500 కోట్లు నష్టపోతున్నారు. ఇదంతా ఏడాది లెక్కనే. రాష్ట్రంలోని మొత్తం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్స్‌లో కోటి మందికి పైగా ఉన్నారు. వారందరికీ లెక్కిస్తే ఏడాదికి లక్షా 30 వేల కోట్ల రూపాయలు కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. పెట్టుబడిదారి వర్గం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వేతనాలు పెంచనివ్వడం లేదు. ఏండ్ల తరబడి వేతన సవరణ కూడా లేదు. కార్మిక శాఖ ప్రతి పాదనలపై ముఖ్యమంత్రి మంత్రులతో కమిటీ వేసి వేతనాలు ఎలా తగ్గించాలా అని ఆలో చిస్తున్నారు. పని గంటలు పెంచడానికి మాత్రం కమిటీ వేయలేదు. చర్చ కూడా జరగలేదు. గుట్టుచప్పుడు కాకుండా జీవో జారీచేశారు. కార్మికుల శ్రమను దోచుకోవడం వల్ల పోగుపడిన పెట్టుబడి క్రమంగా గుత్త పెట్టుబడిగా మారింది. ప్రపంచీకరణ వల్ల విశ్వవ్యాప్తంగా ఫైనాన్స్ పెట్టుబడిగా విస్తరించింది. అది ఇప్పుడు దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్నది. తన ఆటంకాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నది. వాటిలో కీలకమైంది కార్మిక సంక్షేమ చట్టాల మార్పు లేదా రద్దు చేయడం. చారిత్రకంగా ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల ఎనిమిది గంటల పనిదినం సాధ్యమైంది. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 1810 రాబర్ట్ ఓవెన్‌లో 8 గంటల పనిదినం ఆలోచన రేకెత్తింది. 1817లోనే 8 గంటల పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటల వినోదం ఫార్ములా ముందుకు తెచ్చింది. ఇంగ్లాండ్‌లో కార్మికవర్గం పోరాడి 1847లో ఫ్యాక్టరీల చట్టం ద్వారా పది గంటలు చట్టబద్ధమైంది. 1866లో అంతర్జాతీయ వర్కింగ్ మెన్ అసోసియేషన్‌లో మార్క్స్ చొరవతో తీర్మానం చేసింది. 1886 అమెరికా చికాగో వీరుల త్యాగం తెలిసిందే. రష్యా విప్లవం తర్వాత ఎనిమిది గంటల పని అనేక దేశాలు సాధించుకున్నాయి. భారతదేశంలోనే 1862 హౌరా రైల్వే కార్మికుల సమ్మె 8 గంటల పని కోసం జరిగింది. 1919 ఐఎల్ఓ ఏర్పడ్డ తర్వాత అన్ని దేశాల్లో అమలు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఐఎల్ఓ మొదటి కన్వెన్షన్‌లోనే 8 గంటల పనిదినం నిర్ణయమైంది. కానీ దీన్ని మోడీ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ కూడా ఐఎల్ఓ కన్వెన్షన్ తీర్మానాన్ని ధిక్కరించి పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి బానిసత్వంలోకి నెట్టివేస్తున్నది. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు పెట్టుబడిదారుల కోసం ప్రపంచ పర్యటనలు చేస్తున్నారు. అక్కడి దేశాల పనిగంటలు పరిశీలించారా? అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, స్వీడన్, ఆస్ట్రేలియా, నెదర్‌ల్యాండ్స్ లాంటి దేశాల్లో ఐదు రోజుల పని, రెండు రోజుల పాటు సెలవులిస్తున్నారు. వారానికి 30 గంటల నుండి నలభై గంటలలోపే అమలు చేస్తున్నారు అవసరాలకు సరిపడే వేతనాలు నిర్ణయిస్తున్నారు.కానీ మన దేశంలో పనిగంటలు పెంచుతూ చట్టాలు చేస్తున్నారు. బహుళజాతి కంపెనీలు మన దేశంలో చవకగా లభించే శ్రమశక్తి దోచుకోడానికి వస్తున్నాయి. సంపద మూటగట్టుకొని పోతున్నాయి. అందుకు పాలకవర్గాలు విధానాలను మార్పు చేసి ఏకపక్షంగా సహకరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర కార్మికవ్యతిరేక నిర్ణయాల్ని దేశంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మాత్రమే ప్రతిఘటిస్తున్నాయి. పది కార్మిక సం ఘాలు ఒక్కటై జూలై 9న 25 కోట్ల మందితో సమ్మె చేశాయి. అయినప్పటికీ పాలక వర్గాల్లో మార్పురావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికవర్గమంతా ఒక్కతాటిపైకి రావాలి. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం కోసం మరో చారిత్రక పోరాటానికి సిద్ధమవ్వాలి.

# రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉచితాలను నియంత్రించాలి

బనకచర్ల ద్వారా తెలంగాణ కి నష్టం

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

**నల్గొండ జులై 21 ప్రభాత సూర్య** రాజ్యాంగ పదవులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు మాట్లాడే భాష చాలా ఘోరంగా ఉందని, ప్రతిపక్ష,అధికార పక్షాలు తప్పుడు భాషను వాడి ప్రజల ఈసాగింపుకు గురికావద్దని చెప్పారు. రాజకీయ పార్టీలు ఎన్నికలలో వేల కోట్లు డబ్బులు ఖర్చుపెడుతున్నార నీ., దీంతో అన్ని రాష్ట్రాల్లో అవినీతి పెరిగిపోతుందనీ చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉచితాలను నియంత్రించాలన్నారు. తెలంగాణ లో ఇతర




రాష్ట్రాల వ్యక్తులు అన్ని పనులలో ఎక్కువగా ఉన్నారనీ, వ్యవసాయ కూలీలు సైతం భీహార్ లాంటి రాష్ట్రాల నుండి వస్తున్నారనీ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రభుత్వం అందించే పథకాల కోసం ప్రజలు ఎదురుచూసే పరిస్థితి ఉండొద్దన్నారు.ఉచితాలు తగ్గించి, అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు. ఎన్నికల సంఘం,సుప్రీం కోర్టు,కేంద్రం అవినీతిపై ద్రుష్టి సారించాలని,ఎన్నికల్లో ఖర్చు చేసే విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మద్రాస్ కు నీళ్లు తీసుకుపోవడానికి ప్రాజెక్ట్ ల అనుసంధానం జరిగిందని, ఇచ్చంపల్లి నుండి నాగార్జున సాగర్ కు నీళ్లు వస్తే తెలంగాణ కు మేలు జరుగుతుందన్నారుబనకచర్ల ప్రాజెక్ట్ ను తెలంగాణ గట్టిగా వ్యతిరేకిస్తుందని,బనకచర్ల ద్వారా తెలంగాణ కి నష్టం జరుగుతుందని తెలియజేశారు.

## మియాపూర్ బోనాల మహోత్సవాల్లో

# పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్

**శేరిలింగంపల్లి, ప్రభాత సూర్య** :తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మియాపూర్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మ తొట్టెల శోభాయాత్ర మీసేవా ప్రభుత్వ పాఠశాల రోడ్, మియాపూర్ ఆర్గనైజర్ల ఆహ్వానంపై యలమంచి ఉదయ్ కిరణ్ , రాంచందర్ గౌడ్, శరత్, వంశీ, వినోద్, ప్రవీణ్, రత్నాచారి, నాగసాయి, తులసి, అభిజీత్, సతీష్, సింహాచలం తదితర యువజన నాయకులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దినేష్ గౌడ్ ఆధ్వర్యంలోని మియాపూర్ యూత్ వింగ్ భక్తిశ్రద్ధలతో నిర్వహించింది. ఇది మియాపూర్ ప్రజల ఐక్యతను, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించింది. హేమాదుర్గ ఆలయంలో బోనాల ఉత్సవం ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ బండి రమేష్ , యలమంచి ఉదయ్ కిరణ్, శరత్, ఎంఆర్‌కే చౌదరి, వంశీ, వినోద్, తులసి, ప్రవీణ్, రత్నచారి, నాగసాయి, సతీష్, అభిజీత్, వాసు, సింహాచలం తదితరులు సంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు. మియాపూర్ గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవం ఘనంగా సాగింది.టీఎన్ నగర్ బోనాల సంబరాలు పోచమ్మ తల్లి దేవాలయం: టీఎన్ నగర్ నిర్వాహకులు సంజయ్, నరసింహులు, బాబు, మాహి, అశోక్, ప్రవీణ్, కాశి, రాజేశ్ ఆహ్వానంపై యలమంచి ఉదయ్ కిరణ్ , రత్నాచారి, నాగసాయి, తులసి తదితర యువజన సభ్యులతో కలిసి ఆలయ కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంప్రదాయ బోనాలతో, కోలాటలతో, అమ్మవారి పాటలతో తెలంగాణ జానపద సాంప్రదాయాలకు జీవం పోసారు.ఈ బోనాల పర్వదినం మన తెలంగాణ సమైక్యతకు, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచింది. "బోనాలు అనేవి మన సంస్కృతి సంపదకు నిలువెత్తు గుర్తింపు. ఈ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడమే కాదు, సమాజంలో ఐక్యతను, సేవా ధర్మాన్ని చాటే సందర్భం కూడా. యలమంచి ఉదయ్ కిరణ్, మియాపూర్ జనరల్ సెక్రటరీ , ట్రస్టు చైర్మన్అందరికీ బోనాల శుభాకాంక్షలు. మన సంస్కృతి మన గర్వం మన పండుగ మన ఐక్యత ప్రతీక అని ఆయన తెలిపారు.



# పేపర్ ప్లేట్లలో వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం : నిపుణులు హెచ్చరిక

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** దీనికి ప్రధాన కారణం, పేపర్ ప్లేట్లలో ఉపయోగించే కొన్ని రసాయనపూతలు. వాటివల్ల కలిగే ప్రమాదాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇక్కడ వివరంగా ఉన్నాయి.

పేపర్ ప్లేట్ల వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం

పేపర్ ప్లేట్లు పూర్తిగా కాగితంతో తయారైనప్పటికీ, అవి నీటికి తడవకుండా, జిడ్డుగా కనిపించకుండా చేయడానికి వాటికి ఒక ప్లాస్టిక్ పూత లేదా రసాయన పూత వేస్తారు. ఈ పూతల్లో ఉండే కొన్ని రసాయనాలు ఆరోగ్యానికి హానికరమైనవి.

బిస్ఫినాల్-ఏ (బి.పి.ఏ.) మరియు పి.ఎఫ్.ఏ.ఎస్. ఇవి పేపర్ ప్లేట్లకు నీరు, నూనె అంటకుండా చేసేందుకు ఉపయోగించే రసాయనాలు. వేడి ఆహారాన్ని ఈ ప్లేట్లలో వేసినప్పుడు, ఈ రసాయనాలు ఆహారంలోకి చేరే అవకాశం ఉంది. బి.పి.ఏ. మానవ శరీరంలోని ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్లను ప్రభావితం చేసి, హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. ఇది రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్లకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



పి.ఎఫ్.ఏ.ఎస్. అనే రసాయనాలను "ఎప్పటికీ ఉండే రసాయనాలు" అని కూడా అంటారు, ఎందుకంటే అవి పర్యావరణంలో, శరీరంలో చాలా కాలం ఉంటాయి. ఇవి కూడా క్యాన్సర్, థైరాయిడ్ సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉన్నాయి.

రంగులు: రంగురంగుల పేపర్ ప్లేట్లలో వాడే రంగులు కూడా కొన్ని రసాయనాలతో కూడి ఉండవచ్చు. ఇవి ఆహారంలో కలిస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఈ రసాయనాలు శరీరంలోకి చేరినప్పుడు, కాలక్రమేణా పేరుకుపోయి, కణాలకు హాని కలిగించి, క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఈ ప్లేట్లను వాడటం వల్ల మరింత ప్రమాదం ఉంటుంది.తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పేపర్ ప్లేట్ల వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడానికి లేదా నివారించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు:

**వేడి ఆహారాన్ని నివారించండి:**

పేపర్ ప్లేట్లలో వేడి వేడి ఆహారాన్ని (కూరలు, సాంబారు, బిర్యానీ వంటివి) వడ్డించడం మానుకోండి. వేడి వల్ల రసాయన పూతలు కరిగి ఆహారంలోకి చేరి, ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు.

**నాణ్యతను తనిఖీ చేయండి:**

ఎప్పుడూ మంచి నాణ్యత గల (ఫుడ్-గ్రేడ్) ప్లాస్టిక్ పూత లేని పేపర్ ప్లేట్లను వాడండి. లేదంటే ప్లాస్టిక్ పూత లేని ప్లేట్లను వాడటం ఉత్తమం.



**ప్రత్యామ్నాయాలను వాడండి**

గాజు, స్టీలు, సిరామిక్ ప్లేట్లు వంటి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నా యాలను వాడటం గురించి ఆలోచించండి. మరీ ముఖ్యంగా, పిల్లలు, గర్భిణీ స్త్రీలు వీటిని వాడటం సురక్షితమని నిపుణులు పేర్కొన్నారు.పరిశోధన చేయండి: పేపర్ ప్లేట్ల గురించి ఇంకా వివరాలు తెలుసుకోవడానికి నిపుణులతో సంప్రదించండి.

గమనిక: మంచి నాణ్యత గల ప్లేట్లను ఎంచుకోండి. వాటిపై 'ఫుడ్-గ్రేడ్' అని స్పష్టంగా లేబుల్ చేసివుండాలి. ప్రమాదాలకు లోబడి తయారు చేయబడిన ఉత్పత్తులను ఎంచుకోండి.

జాతికర్త బలరాం యాదవ్ ప్రముఖ ఆరోగ్య ఆహార సూచికులు హైదారాబాద్ వారు తెలిపారు

మన జీవన విధానం లో చాలా మార్పులు వచ్చాయి వాటిల్లో ప్రధానం గా ఈ ప్లాసిక్ మహమ్మారి అది మన జీవనం లో ఒక భాగం గా మారింది ,ప్లాసిక్ తో ఎన్నో అనారోగ్యలు ఉన్నాయి వాటిలో ఎక్కువగా క్యాన్సర్ వస్తుందని ఎన్నో పరిశోధనలు మన కి తెలుపుతున్నాయి , వేడి వేడి ఆహారం ఆ పేపర్ ప్లాట్ లో పెట్టుకొని తిన్నడం వలన జీర్ణం వ్యవస్థ లో పెను మార్పులు వస్తాయి ,ఆ ప్లాస్టిక్ మన లో కి వెళ్లి క్యాన్సర్ కణాలు మరింత బలంగా పెరుగుతాయని మన కి తెలుస్తుంది ,కాబట్టి బయట తిన్నె ముందు బాగా ఆచితూచి ఆలోచించి తినాలి

అరిటాకు లో తినడం చాలా ఆరోగ్యంగా ఉంటుంది, మన శరీరానికి కావలసిన పోషకాలు లభిస్తాయి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి కుదిరితే ఎక్కువ అరిటాకు లో భోజనం ,టిఫిన్ వాటివి తినడం చాలా మంచిదనీ బలరాం యాదవ్ తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



**సంస్థాన్ నారాయణపురం, జూలై 21 ( ప్రభాత సూర్య ) :** ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన నారాయణపురం మండలంలోని కడిలబాయి తండా లో జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలంలోనీ పిల్లలపహాడ్ గ్రామానికి చెందిన దండుగుల రంజిత్ కంప్రెషర్ ట్రాక్టర్ పై డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ట్రాక్టర్ పని నిమిత్తం ఆరుట్ల గ్రామానికి వెళ్తుండగా రాచకొండ ప్రాంతంలోనీ కడీలబావి తండ మూలమలుపు వద్ద ఎదురుగా డీసీఎం వస్తుండడంతో ట్రాక్టర్ ను రోడ్డు దింపే క్రమంలో ప్రమాదవశాత్తు పక్కన ఉన్న గుంతలో పడిపోయింది. ట్రాక్టర్ బోల్తా పడడంతో రంజిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

## సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంబించిన ఎమ్మెల్యేలు





**భువనగిరి,జులై 21( ప్రభాత సూర్య):** భువనగిరి పట్టణ కేంద్రంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంధ్య నర్సింగ్ హెూమ్ పేరిట గత 25 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు సేవలు అందిస్తున్న సంధ్య హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు . అధునాతన పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం , నర్సింగ్ బృందంచే వైద్య సేవలు అందిస్తారని అన్నారు . సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో జనరల్ సర్జన్ , జనరల్ ఫిజిషియన్ , డయాబెటాలజిస్ట్ , లాపరోస్కోపిక్ సర్జన్ , గైనకాలజిస్ట్ , ఆర్తో పెడిక్ సర్జన్ , స్కిన్ స్పెషలిస్ట్ , కార్డియాలజిస్ట్ , ఈ ఎన్ టి సర్జన్ , డెంటల్ సర్జన్ ల పర్యవేక్షణలో రోగులకు చికిత్స అందిస్తారని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంధ్యా, డా.ఎం సుధీర్ రెడ్డి, డా. వి. సాయి కిరణ్,హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తల శ్రీనివాస్,యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు .

## మలబార్ గోల్డెన్ డైమండ్స్ షోరూమ్‌లో న్యూ ప్రోడక్ట్ పోస్టర్ లాంచ్ ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** కొండాపూర్ ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ , డైమండ్స్ తమ కొండాపూర్ షోరూంలో డైమండ్స్ షోని ప్రారంభించింది, మలబార్ గోల్డ్ , డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ ఈ సంస్థ తమ కొండాపూర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని వినియోగదారులు శ్రేయోభిలాషులుమలబార్ గోల్డ్ , డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూధరించే నగలు,వివాహ ఆభరణాలు లైట్ వెయిట్ ఆభరణాలు పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ కొండాపూర్ షోరూంలో జులై.22 /నుండి.27 జూలై 2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది.వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసినరోజుధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది. ఈ డైమండ్ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి, బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు, మరియు వజ్రాభరణాల వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు పొందవచ్చు అని తెలిపారు.

## ఫలహారం బండి మహోత్సవంలో పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తారా నగర్ పోచమ్మ టెంపుల్ , తుల్జా భవాని టెంపుల్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

**జిల్లా ఉపాధ్యక్షుల పల్లెర్ల అంజయ్య**



**భువనగిరి, జూలై 21( ప్రభాత సూర్య):** ఈనెల 23, 24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అట్టడు వర్గాల హక్కుల కోసం కూలి పెంచాలని, భూమి పంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పరిరక్షించాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తూ వ్యవసాయ కార్మికులకు, పేదలకు అండగా నిలుస్తుంది వ్యవసాయ కార్మిక సంఘమని అన్నారు. 1936 లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ స్థాయిలో పెత్తందార్లు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి, శ్రమ దోపిడీకి, సామాజిక అణిచివేతకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా మిగులు భూములను పేదలకు పంచాలని పోరాడి భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా అనేక మందికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, దున్నుకొని జీవించడానికి సెంట్ భూమి కూడా లేని వారు లక్షలాదిగా ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతుందని తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధికి ఉరి పెడుతుందని విమర్శించారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి, ప్రజా పంపిణీ వ్యవస్థనే లేకుండా చేయాలని చూస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపైన, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూ సమస్యలపైన పోరాటాలను రూపొందించడానికి బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్రకమిటీ సమావేశాల్లో చర్చిస్తారని తెలియజేశారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములుతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కూడా పాల్గొంటున్నారని తెలియజేశారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలా అందరిపై ఉండాలి....




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆషాడం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారనగర్ లోని శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి ఆలయం నుండి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరిఖపూడి గాంధీ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల సిగాలు, యువకుల నృత్యాలతో ఉత్సాహంగా ఊరేగింపు ఘనంగా సాగింది.

## గోపన్నపల్లి తండాలో బోనాల జాతర ఘనంగా శ్రీ ఈదమ్మ, పోచమ్మ తల్లులకు గ్రామస్తుల బోనాల సమర్పణ



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్నపల్లి తండాలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామ దేవతలైన శ్రీ ఈదమ్మ, పోచమ్మ తల్లులకు మహిళలు సంప్రదాయ వేషధారణతో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవార్ల దర్శనార్థం ఆలయానికి తరలివచ్చారు. సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామస్తులు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి వచ్చారు. "జై జై తల్లీ" నినాదాలతో గ్రామం మార్మోగింది. పోతురాజుల ఆటలు, డప్పులు, మేళతాళాల మోగింపుతో పల్లె పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాన్ని పూలతోరణాలు, రంగవాళ్లు, దీపాలతో అద్భుతంగా అలంకరించారు.
ఈ కార్యక్రమాన్ని శ్రీ ఈదమ్మ పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా గణేష్



**కూకట్ పల్లి, జులై 21 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఎల్లమ్మ, పోచమ్మ, మహంకాలమ్మ, మరెమ్మ, నాగమ్మ దేవాలయాల్లో నిర్వహించిన ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన అందరిపైన ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండేవిదంగా అమ్మవారి చల్లని చూపు అందరి పైన ఉండాలని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, సంగమేష్, రవీందర్, యాదగిరి శ్రీను, జనార్దన్, మల్లేష్, నాగరాజు, రవి, వెంకటకృష్ణ, రాజు, నరేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## 150ఏళ్లుగా ముద్దపురం కుటుంబం ఘటాలు సమర్పించడం అదృష్టంగా ఉంది ప్రముఖ సమాజ సేవకులు ముద్దపురం సహదేవ్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 21 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ లో వందల ఏళ్ల నాటి చరిత్ర గల దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారికి150గా ఏళ్లు శ్రీ పోచమ్మ తల్లికి మొదటి ఘటం సమర్పించడం చాలా అదృష్టంగా ఉందని ముద్దపురం సహదేవ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ముద్దపురం సహదేవ్ మాట్లాడుతూ బోనాల పండుగ ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటమాదిరిగానే ఈసారి కూడా అమ్మవారికి ఘటం సమర్పించడం పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నానని, ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని యావత్ రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కంచి మహేందర్, కే.రమేష్, కే.అనిల్, కే.రాజు పటేల్, కే.పాండు, వారాల స్వామి, శివ, అభినవ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ అచ్యుతానందన్ మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరపున సంతాపం



**భువనగిరి, జూలై 21( ప్రభాత సూర్య):** కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వివిఎస్ అచ్యుతానందన్ మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున సంతాపాన్ని ప్రకటిస్తున్నామని జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కామ్రేడ్ అచ్యుతానందన్ కమ్యూనిస్ట్ ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడు, అనుభవజ్ఞుడని కేరళతో పాటు వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థుడైన నాయకుడని తాను పని ప్రారంభించిన ఆస్పిన్వాల్ కంపెనీలో కొబ్బరి కార్మికులను సంఘటితం చేయటం ద్వారా ఆయన తొలిసారిగా ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో పోరాటాలు నడిపి కార్మికులకు అండగా నిలబడ్డారని అన్నారు. భూస్వాములచే దారుణమైన దోపిడీకి గురవుతున్న కుట్టనాడ్‌లోని వ్యవసాయ కార్మికులతో కలిసి పని వారి హక్కుల కోసం నిలబడ్డారని, ట్రావెన్‌కోర్ దివాన్‌కు వ్యతిరేకంగా పున్నప్రా - వాయలార్ తిరుగుబాటు సమయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. కేరళ అసెంబ్లీకి ఏడు పర్యాయాలు ఎన్నికయ్యారని, రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకుడిగానూ, 2006 నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగానూ పనిచేశారని ముఖ్యమంత్రిగా ఆయన పదవీకాలం అంతా శ్రామికుల, పేదల సంక్షేమం కోసమే పని చేసారని అన్నారు. ఆయన జీవితం మొత్తం కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం, సామాజిక సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాడిన గొప్ప యోధుడని వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తుమని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉంది

**పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి**



**కూకట్ పల్లి, జులై 21 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్, అరికెపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం వివేకానంద నగర్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిఏసి చైర్మన్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బోనాల జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, రాజు యాదవ్, శ్రీధర్ రావు, లక్ష్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలి

**వనపర్తి జిల్లా కాంగ్రెస్. అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ**



**వనపర్తి. జూలై21 (ప్రభాత సూర్య)** 10 సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు బీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు.వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వకుండా కాలం గడిపిందని కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఒక్క వనపర్తి జిల్లా లోనే 36,323 కుటుంబాలకు రేషన్ కార్డు ఇచ్చి అండగా నిలబడిందని అన్నారు.10 సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయకుండా కాలం గడుపుతే సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఆదుకోవాలని మేనిఫెస్టో లో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం జిల్లా వ్యాప్తంగా 61,687 రైతులకు 49,11,43,107 కోట్ల రూపాయలను రుణమాఫీ చేశారని అన్నారు.రైతు భరోసా కింద 175869 రైతులకు 205 కోట్లు ఇచ్చి పంటల పెట్టుబడికి సహాయంగా నిలిచామని అన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కృష్ణానది , గోదావరి నీళ్ళు వాట కోసం నోరు మెదపని నాయకులు రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల కరెంటును ఉచితంగా అందిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో వరి పండించిన రైతు నుంచి ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొంటూ సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో ప్రతి పల్లెలో ఇందిరమ్మ ఇల్లు ఉండాలని ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం వారికి సోలార్ ప్లాంట్లను, పెట్రోల్ బంక్ లను,ఆర్టీసీ బస్సుల ఓనర్లను చేసి వారి అభివృద్ధికి సహకరిస్తుందని అన్నారు.దేశంలోనే మొట్టమొదటిగా కుల గణన చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు.వచ్చే స్థానిక ఎలక్షన్లో 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తున్నామని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈనెల 25న న్యూఢిల్లీ తల్క టోరా స్టేడియంలో భాగీ దారీ న్యాయ సమ్మేళనం కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని అందులో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వివిధ రాష్ట్రాల ఓబిసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని,కావున వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్,వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా,వనపర్తి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్,చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్,జానంపేట నాగరాజు,మన్యం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వై భాస్కర్ రెడ్డి



**కూకట్ పల్లి, జులై 21 (ప్రభాత సూర్య) :** బాలానగర్ ఏసిపి పింగళి నరేష్ రెడ్డి నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ స్టేట్ ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ క్షణం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన ప్రకటించారు. తన దృష్టికి వచ్చే ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించడానికి పోలీసులు సిద్ధంగా ఉండేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతల మెరుగుదలకు కృషి జరుగుతుందని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రమణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి

**స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఇలాఖాలో క్రీడాకారులు ఇబ్బందులు పడటం బాధాకరం**

**టౌన్ హాల్, కూరగాయల మార్కెట్, ఇండోర్ స్టేడియాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలి**

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి జులై 21 (ప్రభాత సూర్య)** వనపర్తి పట్టణంలో నెలకొన్న పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి..త్వరితగతిన పూర్తి చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వనపర్తి పట్టణంలో భారీగా తరలివచ్చిన స్థానిక ప్రజలతో కలిసి చింతల ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాతబజార్ లోని కాళీకాంబ ఆలయాన్ని దర్శించుకుని జమ్మిచెట్టు నుంచి గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్, వివేకానంద చౌరస్తా మీదుగా హాకీ అకాడమీ వరకు సమస్యలు తెలుసుకుంటూ ఉత్సాహంగా వాకింగ్ చేశారు. రాచాల యుగంధర్ గౌడ్. మీడియాతో మాట్లాడుతూ ఏళ్లుగా అసంపూర్తిగానే రోడ్ల విస్తరణ ప్రక్రియ సాగడం సిగ్గుచేటని, రోడ్ల విస్తరణ పనులు వెంటనే పూర్తి చేసి బాధితులను ఆదుకోవాలన్నారు..కోట్లాది రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన టౌన్ హాల్, కందకం యందు నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయాన్ని మరియు ఇండోర్ స్టేడియాన్ని వెంటనే అందుబాటులోకి.తేవాలన్నారు.గాంధీ.చౌకులోప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ మరియు మరుగుదొడ్లు నిర్మించాలన్నారు.టౌన్ పోలీస్ స్టేషన్ ముందు తవ్విన రోడ్డును వెంటనే పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.పాత బస్టాండును త్వరితగతిన నిర్మించి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ఆర్టీసీ అధికారులను కోరారు.హాకీ అకాడమీలో క్రీడాకారులకు సరైన వసతులు లేవని, గత ఐదేళ్లుగా ఒక్క హాకీ స్టిక్ కూడా ఇవ్వలేదని క్రీడాకారులు రాచాల దృష్టికి తీసుకురాగా...స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఇదే జిల్లాకు చెందిన నాయకుడని, తన స్వంత నియోజకవర్గంలో క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమని, క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.ప్రతీ కాలనీకి సీసీ రోడ్లు, శివారు కాలనీల వరకు నల్లా కనెక్షన్లు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో బీసీ బాలుర కళాశాల వసతి గృహం మంజూరు చేసి రూ.1.5 కోట్లు నిధులు కేటాయించారు కానీ స్థలం కేటాయించలేదు.. వెంటనే స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి , జిల్లా కలెక్టర్ . పట్టణ అభివృద్ధిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యలపై ఎన్నో ఏళు ్లగా.పోరాటంచేస్తున్నామని తెలిపారు, వచ్చే స్థానిక, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టి వారిని గెలిపించుకుంటామన్నారు. మార్నింగ్ వాక్ కార్యక్రమానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్, వహీద్, రమేష్ సాగర్ తదితర యువ నాయకులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్, ప్రసాద్ గౌడ్, నాగరాజు, నరేందర్ సాగర్ యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడు మోఇజ్ ను పరామర్శించిన బండి రమేష్



**కూకట్ పల్లి, జూలై 21 (ప్రభాత సూర్య) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కూకట్ పల్లి లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోఇజ్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, సలీం, శివ చౌదరి, బాలరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**రాష్ట్ర కార్యదర్శి గుంద్రాతి మధు గౌడ్**



**పెబ్బేరు జూలై21 (ప్రభాత సూర్య)** టీయూడబ్ల్యూజే (ఐజేయు) తృతీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ స్టేట్ సెక్రటరీ గుంద్రాతి మధు గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన జిల్లా మహాసభల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న టీయూడబ్ల్యూజే యూనియన్ పెద్దపీట వేస్తుందని అన్నారు.ప్రతి సమస్యలపై గళమెత్తి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి జర్నలిస్టులకు కావలసిన విద్య,వైద్యం,అక్రిడిటేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే అని చెప్పారు.తృతీయ జిల్లా సభలకు ముఖ్య అతిథులుగా మంత్రులు జూపల్లి కృష్ణా రావు,వాకిటి శ్రీహరి,స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్,ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్,యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,ప్రధాన కార్యదర్శి రామ్నారాయణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి వస్తున్నారని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా వారిని కోరనున్నట్లు తెలిపారు. కమిటీలో ఉండేవారే లీడర్లు కాదని, సభకు వచ్చే ఒక్క జర్నలిస్టు లీడరేనని అన్నారు.జిల్లా మహాసభలకు అన్ని మండలాల నుంచి యునియన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఇటీవలే న్యాయవాద పట్టా అందుకున్న సీనియర్ జర్నలిస్టు పౌర్ణా రెడ్డిని పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు వనపర్తి నుంచి వచ్చిన యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాధవరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, జర్నలిస్టులు ఊషన్న, శ్రీనివాసరావు, రాజు, మణ్యం, నరసింహరాజు, అరుణ్,ఎన్.శ్రీనివాస్,రవికాంత్, ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు.విజయ్ కుమార్, బాలరాజు, కిరణ్ కుమార్ గౌడ్,రాజేంద్రప్రసాద్, గోపాలకృష్ణ, ఎ.విజయ్, ,కెఎం. భాషా,అతీక్, మణ్నెం, రమేష్, నాగరాములు,రాంబాబు,రామకృష్ణ,రంజిత్,తరుణ్,ప్రకాష్,గో పి,నాగరాజు, మహేష్, శంకర్, మిద్దె రాములు, శ్రీకాంత్, బద్రుద్దీన్, గోవిందు,రాజేష్,ఎం. రాములు,ఎ. రాము, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ కొండచిలువతో కుటుంబీకులు భయందోళన






**స్నేక్ సొసైటీ అధ్యక్షులు చిర్ల కృష్ణ సాగర్**

**పెబ్బేరు జూలై21 (ప్రభాత సూర్య)** పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామంలోని ఓ నివాసంలో కొండచిలువను స్నేక్ సొసైటీ అధ్యక్షులు చీర్ల కృష్ణ సాగర్ పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామంలో పెళ్లూరి కృష్ణయ్య మూడో సంతానమైన పెళ్లూరు చెన్నకేశవులు ఆదివారం రాత్రి భోజనం చేసి 10 గంటల సమయంలో ఇంటికి వచ్చి వరండాలో పరుపులు వేసుకొని పడుకోన్నాడు గాఢ నిద్రలోకి జారుకున్నాడు సరిగ్గా తెల్లవారుజామున 3:45 గంటల సమయంలో కుక్కలు అరుస్తున్న శబ్దాని విని లేచి పడుకున్న పరుపులో ఏదో కదులుతున్నట్లు గ్రహించి చూడగా బుష్,బుష్ అని శబ్దాలను విని పక్కన చూడగా పరుపు పక్కనే కొండచిలువను చూసి తీవ్ర భయాందోళనకు గురై వెంటనే పెద్ద నాయన సాయన్నకు సమాచారం ఇవ్వడంతో ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఇంటి పక్కలో ఉన్న పెళ్లూరు మల్లేష్ కి సమాచారం ఇవ్వగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న సాగర్ స్నేక్స్ సొసైటీ అధ్యక్షులు చీర్ల కృష్ణసాగర్ కి తెల్లవారుజామున 4గంటల సమయంలో ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే అతని శిష్య బృందాన్ని వెంటబెట్టుకొని చెలిమిళ్ళ గ్రామం కృష్ణయ్య ఇంటికి చేరుకొని ఇంటి మెట్ల కింద దాగి ఉన్న కొండచిలువను ఎంతో కష్టపడి సురక్షితంగా బంధించడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నా రు.కృష్ణ సాగర్ మాట్లాడుతూ...గ్రామస్తులకు ఎవరికైనా ఏ పాములు వన్యప్రాణులు కనబడినతే వెంటనే సంబంధిత ఫారెస్ట్ అధికారులకు తెలియజేయగలరని సూచించారు. బం ధించిన కొండచిలువను సురక్షితమైన అడవి ప్రాంతంలో ఫారెస్ట్ అధికారుల సమక్షంలో వదిలివేస్తానని తెలిపారు. కొండచిలువ పొడవు 7 ఫీట్లు, బరువు 13 కేజీలు ఉంటుందని తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ్, సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు చిలుక కుమార్ సాగర్,అవినాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కార్టూన్ పోటీలలో నగదు బహుమతి అందుకున్న వెంటపల్లి సత్యనారాయణ





**-జిల్లా ఖజానా శాఖ అధికారిగా పని చేస్తూ కళా రంగంలో గుర్తింపు**

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** సుప్రసిద్ధ సాహితీవేత్త మామిడిపూడి రామకృష్ణయ్య స్మారకార్ధం విశాలాక్షి మాస పత్రిక 16 వ వార్షికోత్సవము సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి కార్టూన్ పోటీలలో గ్రంధాలయాలు నేటి స్థితి పై ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్ట్ చిత్రకళ పై శతాధిక వ్యాసాలు రాసిన మహబూబాబాద్ జిల్లా ఖజానాదికారి వెంటపల్లి సత్యనారాయణ వేసిన కార్టూన్ నగదు బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా నిన్న చారిత్రక నెల్లూరు టౌన్ హాల్లో ఎంతో ఘనంగా జరిగిన బహుమతుల ప్రధాన వేడుకలో ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప సభాపతి మరియు అధికార భాషా సంఘ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్ ఆంద్ర ప్రదేశ్ నందలి తెలుగు దేశం రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వెంటపల్లి సత్యనారాయణ ఇప్పటికే చిత్రకళ కార్టూన్ రంగాల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 30 కి పైగా అవార్డులు అందుకున్నారు.ఒక్క కార్టూన్ రంగంలోనే 20 అవార్డులు అందులో ఒక్క తెలుగు భాష పై నిర్వహించిన రాష్ట్ర స్తాయి కార్టూన్ పోటీలలో తన కార్టూన్లు రెండు సార్లు మొదటి బహుమతులు మరో రెండు సార్లు ద్వితీయ మహుమతులను అందుకున్నారు . వరల్డ్ బెస్ట్ కార్టూనిస్ట్ అవార్డు కోసం ప్రతి ఏటా నార్వే దేశం నిర్వహించే అంతర్జాతీయ కార్టూన్ పోటీలలో 2020 సంవత్సరానికి గాను వెంటపల్లి గారు వేసిన "షాకింగ్ ది వరల్డ్ బై కోవిడ్ 19 (ప్రపంచాన్ని గడ గడ లాడిస్తున్న కరోనా) అన్న పేరుతో వేసిన కార్టూన్ ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక ఓట్లు సాధించి ఏకంగా అమెరికన్ పొలిటికల్ ప్రెస్ కార్టూనిస్ట్ కెవిన్ కాల్ కల్లాఘర్ ను సైతం ఓడించి ఆ ఏడాది వరల్డ్ బెస్ట్ కార్టూనిస్ట్ అవార్డు తో పాటు 2000 నార్వే క్రోన్స్ నగదు బహుమతి నందుకున్నారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఖజానా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కరోనా కార్టూన్ ప్రదర్శనను అప్పటి ఖమ్మం జిల్లా కలక్టర్ ఆర్వి కర్ణన్ ప్రారంబించారు .అంతేగాక కరోనా కార్టూన్లు పేరుతో ఒక అందమైన కార్టూన్ల బుక్ ని కూడా ప్రచురించారు.తాను ఖమ్మం జిల్లా ఖజానాదికారిగా పని చేసిన కాలంలో తన కార్యాలయాన్ని తన చిత్రకళతో అందంగా అలంకరించి కార్యాలయాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు.ఖమ్మం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని ఖజానా విభాగంలో నేటికి వెంటపల్లి చిత్రాలు వీక్షకులను అలరిస్తున్నాయి. చిత్రకళ రచయితగా ఉభయ తెలుగు రాష్ట్రములలో చిత్ర కళపై విశేషంగా కృషి చేస్తున్న పలు చిత్రకారులను స్వయంగా కలిసి వారి కళ లోని విశిష్టతను విశ్లేషిస్తూ దాదాపు 200కు పైగా ఆర్తికల్స్ ను రాసారు.64కళలు .కాం అనే అంతర్జాల పత్రిక ద్వారా ఈ ఆర్టికల్స్ 27 దేశాలనందలి ప్రజలు వీటిని వీక్షించడం జరుగుతుంది. వీరి కళా సేవ ను గుర్తించి 2017లో లలిత కళా అకాడమి న్యూఢిల్లీ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన జాతీయ స్థాయి దృశ్య కళా రచయితల సదస్సు కి తెలుగు భాష తరుపున ఆహ్వానింప బడిన నలుగురిలో వీరు ఒకరు కావడం గొప్ప విషయం.ఈ సందర్భంగా అప్పటి వరకు వీరు రాసిన చిత్రకళా వ్యాసాలను చిత్ర దీప్తి రూప దీప్తి కళా దీప్తి పేరుతో మూడు సంపుటాలుగా వెలువరించారు.ఉద్యోగ పరంగా జిల్లా ఖజానాదికారిగా ఎన్నో ఒత్తిడులతో కూడుకున్న వృత్తిని ఎంతో చక్కగా నిర్వహిస్తూనే మరో ప్రక్కతన ప్రవృత్తి అయిన చిత్రకళ కార్టూన్ మరియు చిత్రకళ సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న వెంటపల్లి కళా కృషిని జిల్లా కలక్టర్ తో సహా పలువురు జిల్లా అధికారులు మరియు తెలంగాణా గేజిటేడ్ మరియు నాన్ గేజిటేడ్ అధికార మిత్రులు అభినందిస్తున్నారు.

# బ్లాక్ డ్రెస్సులో అందాలతో మతిపోగొడుతున్న సందీప ధార్..





## విజయ దేవరకొండ, రాణా దగ్గుబాటి సహా నలుగురు టాలీవుడ్ ప్రముఖులకు ఈడీ సమన్లు


బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నలుగురు టాలీవుడ్ ప్రముఖ నటీనటులకు సమన్లు జారీ చేసింది. హీరో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మిలకు సమన్లు పంపి.. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ నెల 23న రానా దగ్గుబాటి, జులై 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మిని విచారణకు హాజరుకావాలని సూచించింది. ఇదే కేసులో పేరున్న మిగతా వారికి సైతం దశలవారీగా సమన్లు జారీ చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సలర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసి సమన్లు పంపింది. అక్రమ బెట్టింగ్‌పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలలో పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తున్నది. ఈ బెట్టింగ్ యాప్‌లతో మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. అయినప్పటికీ.. గూగుల్, మెటా సంస్థలు ఇలాంటి యాప్‌లను తమ మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. ఈ టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడమే గాక, వెబ్‌సైట్ల లింక్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయని ఈడీ పేర్కొంది. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో నటీనటులు రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, నిధి అగర్వాల్, ప్రణీత, మంచు లక్ష్మి, శ్రీముఖి, శ్యామల పేర్లున్నాయి. యూట్యూబర్లు హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, లోకల్ బాయ్ నాని యూట్యూబ్ ఛానెల్‌తో సహా అనేక మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లు ఈ కేసులో ఉన్నాయి. బెట్టింగ్ యాప్స్‌తో మనీలాండరింగ్‌తో పాటు హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లుగా ఆరోపణల నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. ఇదే కేసులో గూగుల్, మెటా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడం, వెబ్‌సైట్ల లింక్స్‌ను అందుబాటులో ఉంచుతున్నట్లుగా ఆరోపణలున్నాయి.

## సొంత తమ్ముడిలా చూసుకున్న తమన్

సిత్తరాల సిరపడు, దిమాక్ ఖరాబ్.. వంటి పాటలతో సెన్సేషన్ అయ్యాడు సింగర్ సాకేత్ ఎప్పుడూ చలాకీగా ఉంటూ, హుషారుగా పాటలు పాడే సాకేత్‌కు గతంలో పెద్ద యాక్సిడెంట్ జరిగింది. చావు అంచుల వరకు వెళ్లి వచ్చానంటూ ఆనాటి విషయాలు గుర్తు చేసుకున్నాడు. సింగర్ సాకేత్ మాట్లాడుతూ.. శ్రీరామనవమిరోజు భద్రాచలంలో ఓ షోకి వెళ్లినప్పుడు పట్టపగలే రోడ్డు యాక్సిడెంట్ జరిగింది. ఓ ఆయిల్ ట్యాంకర్ ఇండికేటర్ వేయకుండా సడన్‌గా టర్న్ తీసుకుంది. దాన్ని తప్పించుకోవడానికి మా కారుని కుడివైపు తిప్పాం. హమ్మయ్య అనుకునేలోపు ఎదురుగా మరో కారు వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చెల్లి కాలు ఫ్రాక్చర్ అయింది, నా వెన్నెముకకు బలమైన గాయం తగిలింది. అక్కడ దగ్గర్లో ఆస్పత్రికి వెళ్తే నా కండీషన్ చూసి హైదరాబాద్ తీసుకెళ్లమన్నారు. పక్షవాతం కూడా రావొచ్చేమోనని చెప్పారు. సింగర్ శ్రీకృష్ణ అన్నకు ఫోన్ చేసి.. మా ఇద్దరికీ యాక్సిడెంట్ అయింది, రాలేము. వేరే సింగర్స్‌ను షోకి పంపించమన్నాను. ఆయన ఉన్నచోట ఉండక తన పక్కనే ఉన్న తమన్‌కు విషయం చెప్పాడు. వెంటనే అతడు తన కంపోజింగ్ మధ్యలో ఆపేసి ఆస్పత్రికి వచ్చారు. హాస్పిటల్‌లో తనే దగ్గరుండి అన్నీ చూసుకున్నారు. ఎటువంటి సమస్యా లేదన్న తర్వాత రాత్రి 10.30 గంటలకు వెళ్లిపోయారు. డిశ్చార్జ్ అయ్యాక కూడా వారంరోజులపాటు బెడ్‌పైనే ఉన్నాను. లేచి నిలబడలేకపోయాను. అప్పుడు నాకు పెద్ద హోటల్ నుంచి కొన్నిరోజులపాటు కిచిడీ తెప్పించారు. మనసు బాగోలేదని చెప్తే ఐదు నిమిషాల్లో గోవా టికెట్లు బుక్ చేశారు. వీల్‌చైర్‌లోనే గోవా వెళ్లాను. బీచ్ చూసుకుంటూ కొంత ప్రశాంతంగా గడిపాను. అందుకే తమన్ అంటే నాకు అభిమానం, ఇష్టం అని పేర్కొన్నాడు. ఇక బిగ్‌బాస్ తొమ్మిదో సీజన్‌లో ఎంట్రీ ఇస్తున్నావా? అన్న ప్రశ్నకు ఇలా స్పందించాడు. వెళ్లను అని చెప్పను, వెళ్తున్నా అని కూడా చెప్పను. ప్రస్తుతానికైతే బిగ్‌బాస్ 9వ సీజన్‌కు వెళ్లడం లేదు. కానీ, ఎప్పుడో ఒకసారి తప్పకుండా వెళ్తా.. కెరీర్‌లో ఇంకో అడుగు ముందుకు వేశాక బిగ్‌బాస్ గురించి ఆలోచిస్తాను అని సింగర్ సాకేత్ చెప్పుకొచ్చాడు.



## అందుకే నా పాత్రలు అంతగా నచ్చేశాయి



గత కొన్నేళ్లలో తీసుకుంటే సినిమాలు చాలావరకు తగ్గించేసిన సమంత.. ఓటీటీలపై పూర్తిగా దృష్టి పెట్టింది. పలు వెబ్ సిరీసుల్లో నటించింది. ఈ క్రమంలోనే తాజాగా అమెజాన్ ప్రైమ్ బ్రాండ్ క్యాంపెన్‌లో పాల్గొంది. తన ప్రయాణం అంతా రకరకాల భావోద్వేగాలతో నిండిందని చెప్పుకొచ్చింది. సమంత మాట్లాడుతూ.. ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్ హనీ బన్నీ తదితర సిరీసుల్లో తను పోషించిన పాత్రలని గుర్తు చేసుకుంది. ప్రతి పాత్ర ప్రేక్షకులు అనుభూతి చెందేలా, ఆ పాత్ర తాలూకు భావొద్వేగాలతో మమేకమయ్యేలా ఉంటాయని అందుకే అవి అంతగా వారికి చేరువ అయ్యాయని చెప్పింది. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సామ్ సహనటుడు మనోజ్ బాజ్ పాయ్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలుచేశాడు. ఫ్యామిలీ మ్యాన్‌లో తను పోషించిన పాత్రలోని భిన్న కోణాలు తనపై ఎంత ప్రభావం చూపించాయో మనోజ్ బాజ్ పాయ్ గుర్తుచేసుకున్నాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.